వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 కశింకోట
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 36 విశాఖపట్నం, 11 నవంబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## భద్రతా చర్యల దృష్ట్యా ఏయూ ఆర్చి వైపు వాహనాల రాకపోకలు నిషేధం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 12న విశాఖపర్యటన సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ లో ప్రధానమంత్రినరేంద్ర మోడీ బహిరంగ సభకు ప్రముఖులతో పాటు వేలాది మంది వివిధ ప్రాంతాలనుండి ప్రజలు బహిరంగ సభకు హాజరు అయ్యే అవకాశం ఉన్నందున ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో ముఖ్యంగా ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ లో సభా ప్రాంగణం ఏర్పాట్లు ముమ్మరముగా జరుగుచున్నందున మద్దిలపాలెం ఏయు ఆర్చి నుండి త్రీటౌన్ పోలీసు స్టేషన్ జంక్షన్ వైపు నుండి గాని, త్రీ టౌన్ పోలీసు స్టేషన్ జంక్షన్ వైపు నుండి మద్దిలపాలెం ఏయూ ఆర్చి వైపు భద్రత కారణాల దృష్ట్యా నేటి నుండి ఎటువంటి అన్నిరకాల సాదారణ వాహనాల రాకపోకలను నిషేదించడమైనదని విశాఖ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం తెలిపింది. అలాగే ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ లో జరగ బోవు బహిరంగ సమావేశానికి విశాఖపట్నం పరిసర ప్రాంతాలతో పాటు వివిధ జిల్లాల నుండి అనగా శ్రీకాకుళం నుండి, విజయనగరం (ఎస్. కోట మినహా) నుండి మారికవలస వద్ద ఎడమ వైపు తిరిగి తిమ్మాపురం బీచ్ రోడ్ గుండా ప్రయాణించి పెద్ద వాల్తేరు కురుపాం జంక్షన్ వద్ద కుడి వైపు తిరిగి ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ పార్కింగ్ ప్లేస్ కి చేరుకుంటారు.

భీమిలి నుండి వచ్చు బస్సులు, ఆనందపురం దాటి, మారికవలస వద్ద ఎడమ వైపు తిరిగి, జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం వద్ద బీచ్ రోడ్డు చేరి, కుడి వైపు తిరిగి, ఋషికొండ - సాగర్ నగర్ - జోడుగుళ్లపాలెం మీదుగా కురుపాం జంక్షన్ దాటి పార్క్ హోటల్ జంక్షన్ వద్ద కుడి వైపు తిరిగి, చిన వాల్తేరు వైపు గా ప్రయాణించి, ఆంధ్ర యూనివర్సిటీ జిమ్నాజియం గేట్ వద్ద కుడి వైపు తిరిగి సౌత్ క్యాంపస్ లో ప్రవేశించి, శ్రీ కృష్ణ దేవరాయ హాస్టల్ కు దగ్గరగా పబ్లిక్ ను దింపవలెను. అక్కడ దిగిన పబ్లిక్, శ్రీ కృష్ణ దేవరాయ హాస్టల్ ప్రక్కగా, ఓల్డ్ సిబిఐ కాంపౌండ్ రోడ్డు లో నడిచి సభా ప్రాంగణం చేరవలెను.

మాడుగుల నియోజకవర్గం నుండి వచ్చు బస్సులు పినగాడి, వేపగుంట మీదగా అడవివరం, హనుమంతవాక జంక్షన్ చేరి, కుడి వైపు తిరిగి, వెంకోజీపాలెం మీదుగా కళాభారతి జంక్షన్ వరకు వచ్చి, అక్కడ ఎడమ వైపు తిరిగి కళాభారతి ఆడిటోరియం మీదుగా కుడి వైపు తిరిగి పిఠాపురం రోడ్డు లోనికి వచ్చి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ లో ప్రవేశించి నిర్దేశించిన ప్రదేశంలో పబ్లిక్ ని దింపి పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసుకొనవలెను.

పెందుర్తి, ఎస్.కోట మరియు చోడవరం నియోజక వర్గముల నుండి వచ్చు బస్సులు, వేపగుంట మీదగా అడవివరం, హనుమంతవాక జంక్షన్ చేరి, కుడి వైపు తిరిగి, వెంకోజీపాలెం, శివాజీ పార్క్ రోడ్ వద్ద ఎడమ వైపు తిరిగి ఏయు ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ రోడ్, శివాజీ పార్క్ రోడ్, పెద్ద వాల్తేరు రామలక్ష్మి అపార్ట్మెంట్ వద్ద నిర్దేశించిన ప్రదేశములో ప్రజలని దింపవలెను. అచ్చట నుండి ఏఎస్ రాజా కళాశాల ప్రాంగణంలో పార్కింగ్ చేసుకోవలెను. అక్కడి పార్కింగ్ స్థలం నిండిన తరువాత వాహనాలను బీచ్ రోడ్డులో జోడుగుళ్ల పాలెం నుండి ఎడమవైపు క్రమపద్దతిలో పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు.

నర్సీపట్నం, పాయకరావు పేట, యలమంచిలి, అనకాపల్లి నియోజక వర్గాల నుండి వచ్చు బస్సులు గాజువాక దాటి ఎన్ఏడి జంక్షన్, తాటిచెట్ల పాలెం, గురుద్వార జంక్షన్ మీదుగా ఎన్ హెచ్ రోడ్ గుండా ప్రయాణించి మద్దిపాలెం జంక్షన్ దగ్గర రోడ్డు ప్రక్కగా మరియు మద్దిలపాలెం బస్ స్టేషన్ లోపల నిర్దేశించిన ప్రదేశములో పబ్లిక్ ని దింపవలెను. గాజువాక, విశాఖపట్నం నార్త్ నియోజక వర్గాల నుండి వచ్చు బస్సులు ఎన్ఏడి జంక్షన్, తాటిచెట్ల పాలెం, గురుద్వార జంక్షన్ మీదుగా ఎన్ హచ్ రోడ్ గుండా ప్రయాణించి మద్దిపాలెం జంక్షన్ దగ్గర రోడ్డు ప్రక్కగా మరియు మద్దిలపాలెం బస్ స్టేషన్ లోపల నిర్దేశించిన ప్రదేశములో పబ్లిక్ ని దింపవలెను.

విశాఖపట్నం సౌత్, విశాఖపట్నం వెస్ట్ నియోజక వర్గాల నుండి వచ్చు బస్సులు జ్ఞానాపురం, కాన్వెంట్ జంక్షన్, విశాఖ కంటైనర్ టెర్మినల్ రోడ్ మీదుగా ఫిషింగ్ హార్బర్, బీచ్ రోడ్ గుండా పార్క్ హోటల్ చేరి, పార్క్

(మిగతా 2లో)

## నేడు సీఎం జగన్ విశాఖ రాక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 11, 12 తేదీల్లో విశాఖలో జరగనున్న పలు అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాల్లో ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి పాల్గొంటారు. 11వ తేదీ సాయంత్రం 6.15 గంటలకు గన్నవరం నుంచి విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి ఐఎన్ఎస్ దేగాకు చేరుకొని ప్రధానికి స్వాగతం పలుకుతారు.

శుక్రవారం రాత్రి పోర్టు గెస్ట్‌హౌస్‌లో బస చేస్తారు. 12వ తేదీ ఉదయం 9.40 గంటలకు ఏయూ గ్రౌండ్‌లోని హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.20 గంటలకు ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతారు. 10.30 నుంచి 11.45 గంటల వరకు ప్రధానితో కలిసి పలు శంకుస్థాపనలు, ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. 12.20కి ఐఎన్ఎస్ డేగాకు చేరుకొని ప్రధానికి వీడ్కోలు పలుకుతారు. 12.45లకు విశాఖ విమానాశ్రయం నుంచి గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరుతారు.

## విశాఖలో ప్రధాని మోదీతో పవన్ కల్యాణ్ భేటీ ?



**అమరావతి:** ఏపీలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. జనసేన అధినేత పవన్ కల్యాణ్.. ప్రధాని మోదీతో భేటీ కానుండడం రాజకీయవర్గాల్లో చర్చనీయాశంగా మారింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం విశాఖలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మోదీతో పవన్ ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పరిస్థితులు, తాజా రాజకీయాలపై చర్చించే అవకాశముందని సమాచారం. విశాఖలో భాజపా నిర్వహించే ర్యాలీలో పవన్ పాల్గొంటారా? లేదా? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. రేపు ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో పవన్ విశాఖ చేరుకుంటారు. రెండ్రోజుల పాటు ఆయన విశాఖలో పర్యటిస్తారని జనసేన వర్గాలు తెలిపాయి. ఇటీవల విశాఖ పర్యటన సందర్భంగా పవన్‌ను పోలీసులు అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారి తీసిన విషయం తెలిసిందే.

## సార్ తో మాట్లాడుకుంటే... అంతా ఓకే

### అక్రమమైనా సక్రమమే




జీవీఎంసీలో పనిచేస్తున్న సార్ గారితో మాట్లాడుకుంటే ఎటువంటి అక్రమమైన పనైనా సక్రమంగా మారిపోతుంది. ఇది ఆ సార్ కింద పనిచేసే చైన్ మాన్ (ఒకప్పటి) చెప్పే మాటలు. అగనంపూడి నిర్వాసిత గ్రామాలలో ఎటువంటి అక్రమ పరికైనా ఆయన అండదండలు ఉండాల్సిందే. అక్రమమే కాదు సక్రమంగా పనులు జరుపుకోవాలన్నా సార్ గారిని ప్రసన్నం చేసుకోవాల్సిందే. దీనికి ఉదాహరణ గళ్ళవాని పాలెం కు వెళ్లే ప్రధాన రహదారిలో దర్శనమిస్తుంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం వంద అడుగులు రహదారిగా విస్తరించదలచిన ఈ రోడ్డు పక్కనే ఒకప్పుడు షెడ్లు నిర్మించే తలపెట్టిన వ్యక్తికి చేదు అనుభవం ఎదురయింది. అది సరికాదు అంటూ ఆ షెడ్లను ఏర్పాటు చేసుకునేందుకు ముందుగా ఐరన్ పోల్స్ ను ఏర్పాటు చేశారు. సార్ గారు మరియు 79 వ వార్డు టౌన్ ప్లానింగ్ సచివాలయ సెక్రటరీ ఆగమేఘాలపై వచ్చి రాడ్లను తీసి వేయించారు. కానీ అదే ప్రాంతంలో సార్ గారితో మాట్లాడుకున్న తర్వాత ఏం జరిగిందో మీరే చూడండి. అదే వ్యక్తి జీవీఎంసీలో చైన్ మాన్ సహాయంతో సార్ గారిని కలిసి సంప్రదింపులు జరిపారు .అంతే ఇంకా అడ్డే ముంది. ఆయన గారే సలహా ఇచ్చేశారు. ఆ అక్రమాన్ని సక్రమం చేయడం ఎలా అని. ముందుగా కార్యాలయం సెలవు దినమున అర్ధరాత్రి సమయంలో కంటైనర్ తెచ్చి అక్కడ పెట్టండి తరువాత వాటిని దుకాణాలుగా మార్చుకోండి అని చెప్పారు. సదరు వ్యక్తి అలాగే చేశాడు. అంటే ఇప్పుడు ఆ రెండిట్లో రెండు వ్యాపార సముదాయాలు నడుస్తున్నాయి. ఒకటి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ .. మరొకటి వాటర్ ప్లాంట్ గాను నిర్వహిస్తున్నారు. ఇది సార్ గారి స్టైల్ అర్థమైందా. ఆయన గారిని కలిసి ఆశీస్సులు పొందితే అగనంపూడి నిర్వాసిత గ్రామాల్లో దేనికి అడ్డు ఉండదు. అంతటి గనుడు ఆయన. మరి ఇంకెందుకు ఆలస్యం ఇటువంటి సమస్యలు ఏమైనా ఉంటే మీరు కూడా కలిసి మీ పనులు చకచకా జరిపించుకోవాల్సిందే.

**(జి. రాంబాబు, గాజువాక ప్రతినిధి)**

## మోడీ టూర్‌లో దొంగల హడావుడి : పురంధేశ్వరి



ఏపీలో వైసీపీ వర్సెస్ విపక్షాలుగా సాగుతున్న రాజకీయంలో ప్రధాని మోడీ విశాఖ టూర్ ఓ టర్నింగ్ పాయింట్ ఇస్తోంది. మోడీ టూర్ అధికారిక కార్యక్రమం కాబట్టి ఇందులో విపక్షాల్ని దూరం పెట్టాలని వైసీపీ భావిస్తుండగా.. వైజాగ్ లో తమ తప్పిదాల్ని కప్పిపుచ్చుకునేందుకే ఇదంతా చేస్తున్నారంటూ బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. విశాఖలో తాజాగా ప్రభుత్వం చేపట్టిన కూల్చివేతల్ని బీజేపీ నేతలు తప్పుబట్టారు.

విశాఖలో 15వేల కోట్లకు పైగా కేంద్ర పథకాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు ప్రధాని చేతుల మీదుగా జరగనున్నాయని బీజేపీ జాతీయ కార్యదర్శి పురంధేశ్వరి తెలిపారు. ప్రధాని నిర్మాణం కోసం వస్తుంటే జగన్ సర్కారు మాత్రం ప్రధాని పర్యటన పేరిట కూల్చివేతలు సాగిస్తున్నారన్నారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా, టైము ఇవ్వకుండా పేదల ఇళ్లు, షాపులు కూల్చారన్నారు. మరి భూకబ్జాలు చేసిన వారిమీద ఎందుకు అలా చర్యలు తీసుకోరని ప్రశ్నించారు. ఈ విధ్వంసానికి బెదిరిపోయి రాష్ట్రంలోకి పెట్టుబడిదార్లు రావటం లేదన్నారు. దిల్లీ లిక్కర్ స్కాములో ఈ రోజు అరెస్టయిన వారు ఎవరికి దగ్గరవారు? శరత్ చంద్రారెడ్డి ఎవరి మనిషి? అరవిందో ఎవరిది? అని పురంధేశ్వరి ప్రశ్నల వర్షం కురిపించారు.

మరోవైపు విశాఖ ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేస్తూ కబ్జాలు చేస్తున్నారని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఆరోపించారు. దసపల్లా భూముల కుంభకోణం మీద సీబీఐ,ఈడీలకు ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రజలు వీటిలో ఫ్లాట్లు కొంటే నష్టపోతారు కనుక కొనద్దని సీఎం రమేష్ సూచించారు. ప్రధాని పర్యటనలో దొంగల హడావిడి ఎక్కువైందన్నారు. ఆయన అన్నీ గమనిస్తారని మోడీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అవినీతి అక్రమాలూ సహకరించరని, దిల్లీలో సతీష్ అరెస్టే ఇందుకు నిదర్శనమన్నారు.

విశాఖలోనూ, ఏపీలోనూ కేంద్రం ఎన్నో ప్రాజెక్టులు చేపడుతోందని బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధికి ప్రధాని కృషి చేస్తున్నారని, ఆయనకు వివక్ష లేదని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అందుకు పూర్తిగా విరుద్ధమన్నారు. అక్రమాలకు అన్యాయాలకు ఎక్కడ అవకాశం ఉందా అని వెతుకుతుంటారన్నారు. కక్ష సాధింపు చర్యలతో పాలన సాగిస్తారని కూడా సత్యకుమార్ చెప్పుకొచ్చారు. భూసర్వేలకు కేంద్రం చర్యలు తీసుకుంటుంటే

(మిగతా 2లో)

## విశాఖలో ప్రధాని పాల్గొనే శోభాయాత్ర ఇలా....



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ INS డేగా వద్ద గల మారుతీ జంక్షన్ నుండి నావెల్ డాక్ యార్డ్ రోడ్ మీదగా శోభా యాత్ర. కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు స్పష్టం చేశారు.

విశాఖ నగరంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చేసే స్వాగత ఏర్పాట్లలో భాగంగా ఐఎన్ఎస్ డేగా మార్గంలో నిర్వహిస్తున్న సోభాయాత్ర ఏర్పాటు, సౌకర్యాలు ఇతర విషయాలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు,ఎపి సహా ఇంఛార్జి సునీల్ దేవదర్ జీ, ఎంపి జీవిఎల్ నరశింహరావు, ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్ర మోహన్ తదితరులు పరిశీలించారు.

శోభాయాత్ర కు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేయాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. బిజెపి రాష్ట్ర శాఖ ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది బిజెపి రాష్ట్ర నేతలు అందరూ విశాఖ నగరంలో మకాం చేసి కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తున్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు వస్తున్న విషయాలు విశాఖ వాసులు కు తెలిసేవిధంగా నగరం మొత్తం కాషాయమయం చేస్తూ , పలు సాంస్కృతిక కార్యక్రమాలు తో పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు.

## కార్తీక మహా దీపోత్సవం విజయవంతానికై జేఈఓ పిలుపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం ఆర్ కె బీచ్ లో నవంబరు 14 వ తేదీ టీటీడీ నిర్వహిస్తున్న కార్తీక మహా దీపోత్సవం కార్యక్రమాన్ని టీటీడీ అధికారులు,దాతలు, శ్రీవారి సేవకులు సమష్టిగా పనిచేసి విజయవంతం చేద్దామని టీటీడీ జెఈవో శ్రీమతి సదా భార్గవి పిలుపు నిచ్చారు.

ఆర్ కె బీచ్ లోని కాళిక అమ్మవారి ఆలయం ఎదురుగా బీచ్ లో కార్తీక మహాదీపోత్సవం నిర్వహించే స్థలాన్ని గురువారం ఆమె అధికారులతో కలసి పరిశీలించారు. వేదిక నిర్మాణం , బారికేడ్లు, భక్తులు వచ్చి పోయేందుకు ఏర్పాటు చేయాల్సిన మార్గాల గురించి అధికారులతో ఆమె చర్చించారు. భక్తుల భద్రత , దీపాల ఏర్పాటు,పాసుల జారీ, ప్రసాద వితరణ అంశాలపై శ్రీమతి సదా భార్గవి అధికారులకు పలు సూచనలు చేశారు.

అనంతరం టీటీడీ కళ్యాణ మండపంలో దాతలు, నిర్వాహకులు, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ, 2020లో లోకక్షేమం, హిందూ ధార్మిక ప్రచారం కోసం టీటీడీ కార్తీక మహా దీపోత్సవం కార్యక్రమం ప్రారంభించిందన్నారు. ఇందులో భాగంగానే 14వ తేదీ విశాఖ లో మూడోసారి ఈ కార్యక్రమం నిర్వహణకు ముందుకు వచ్చిందన్నారు. గత ఏడాదికంటే మరింత ఘనంగా దీపోత్సవం నిర్వహణకు దాతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పాల్గొనడానికి 2500 పాసులు జారీ చేస్తున్నామని ఒక పాసుమీద నలుగురిని అనుమతిస్తామన్నారు. 14వ తేదీ ఉదయం కళ్యాణమండపం నుంచి వేదిక వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకుని వెళతామని చెప్పారు. సాయంత్రం 5-30 నుంచి రాత్రి 8 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమం అయ్యాక కూడా విశాఖలో భక్తులు మరచిపోలేనంత ఘనంగా కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు టీటీడీ సివి ఎస్ వో శ్రీ నరసింహ కిషోర్, ఎస్వి బిసి సిఈవో శ్రీ షణ్ముఖ్ కుమార్, ఎస్ఈ శ్రీ జగదీశ్వర రెడ్డి, దాతలు శ్రీ పైడా కృష్ణప్రసాద్, శ్రీ గ్రంధి రాజేష్ , శ్రీ సీతారాం, శ్రీ రాజశేఖర్ తో పాటు కార్తీక దీపోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## అనకాపల్లి జిల్లాలో విస్తృత దాడులు:

### సారాయి, గంజాయి స్వాధీనం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ గౌతమి శాలి, ఐపీఎస్ వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది బుధవారం నాడు మద్యం, ఇసుక, గంజాయి, పశువులు అక్రమ రవాణా, కోడి పందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి, 4 కేసులు నమోదు చేసి, 4గురిని అరెస్టు చేసి, 500 లీటర్ల ఎఫ్.జె.వాష్ ధ్వంసం చేసి, 15 లీటర్ల ఐడీ అరక్ (సారా) స్వాధీనం చేసుకున్నారు.

నక్కపల్లి పీఎస్ పరిధిలో కాగిత టోల్ ప్లాజా సమీపంలో ఎస్సై శిరీషకు రాబడిన సమాచారంపై సిబ్బందితో దాడి చేసి, బొలెరో వాహనంలో రవాణా చేస్తున్న 180 కేజీల అక్రమ గంజాయిని, 5గురు నిందితులను అదుపులోనికి తీసుకుని, బొలెరో వాహనం, 3 మొబైల్స్, రూ.2,150 నగదును మధ్యవర్తులు సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు.

గొలుగొండ పీఎస్ పరిధిలో ఏటిగైరంపేట జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఎస్సై నారాయణరావు సిబ్బందితో దాడి చేసి, పల్సర్ మోటార్ సైకిల్ పై అక్రమ గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురిని అదుపులోనికి తీసుకుని, వారి వద్ద నుండి

(మిగతా 2లో)



# ఆదర్శప్రాయంగా వ్యవసాయ సంస్కరణలు: నాగిరెడ్డి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో చేపట్టిన వినూత్న వ్యవసాయ విధానాలు, సంస్కరణలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ యం.వి.ఎస్.నాగిరెడ్డి తెలిపారు.

గురువారం స్థానిక బోట్ క్లబ్ సమీపంలోని కృషి భవన్ లో రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో జిల్లా రైతులు, అధికారులతో వ్యవసాయ, అనుబంధ రంగాల భాగస్వామ్య పక్షాల ముఖాముఖి చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లంకా ప్రసాద్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ యం.వి.ఎస్.నాగిరెడ్డి ముఖ్య అతిధిగాను, పార్లమెంట్ సభ్యులు వంగాగీత, పిల్లి సుభాష్ చంద్రబోస్, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు విశిష్ట అతిథులుగాను పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో జిల్లా రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పై వారితో ముఖాముఖి చర్చించారు. వాటిపై జిల్లా స్థాయి పరిష్కారాలను స్థానిక అధికారులకు సూచించడంతో పాటు, రాష్ట్ర స్థాయి పరిష్కారం అవసరమైన అంశాలను రాష్ట్ర వ్యవసాయ మిషన్ ద్వారా ప్రభుత్వానికి నివేదించనున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి రైతులు, అధికారుల నుద్దేశించి ప్రసంగిస్తూ వ్యవసాయం రంగం రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉన్నప్పటికీ, కీలకమైన వ్యవసాయ విధాన నిర్ణయాలన్నీ కేంద్రం పరిధిలో ఉన్నారు.. రైతుల పంటలకు మద్దతు ధరలు, ఇన్ పుట్ సబ్సిడీ, పంటల భీమా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతులు, డీజిల్, పెట్రోల్ ధరలు, వ్యవసాయ రుణాలు, వడ్డీలు, ఎరువుల ధరలు అంశాలన్నీ కేంద్ర ప్రభుత్వం చేతులోనే ఉన్నాయి. అయినప్పటికీ సరిహద్దు రాష్ట్రాల్లో ఎక్కడ అమలు కానన్ని రైతు సంక్షేమ, వ్యవసాయ ప్రోత్సాహక పథకాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు. గడచిన 3 మూడు సంవత్సరాల్లో 85 వేల కోట్ల ఆర్థిక సహాయలను, ప్రోత్సాహాలను వ్యవసాయ అనుబంధ రంగా రైతుల ఖాతాలకు నేరుగా చెల్లించడంతో పాటు, 44 వేల కోట్లు వ్యవసాయ ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి మద్దతు ధరకు కొనుగోలు చేసిందన్నారు. రాష్ట్రంలో అమలౌతున్న వ్యవసాయ విధానాలను దేశంలోని ఇతర రాష్ట్రాలతో పాటు, వ్యవసాయ ప్రధాన దేశాలన్ని ఆశక్తిగా అధ్యయనం చేస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ, ఈ క్రాప్ విధానం గురించి ముస్సోరిలోని ఐఎఎస్ శిక్షణా అకాడమీ పాఠ్యాంశంగా చేర్చడం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అనంతపురం వంటి జిల్లాలో నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే, కోనసీమ, కాకినాడ వంటి జిల్లాలో నీటి ముంపు కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని, జిల్లాల వారిగా రైతులు, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి సమగ్రంగా పరిష్కారించేందుకే వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలో రైతులు, అధికారులతో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని. ఈ చర్చలలో స్థానిక ఎంపిలు, ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని రైతాంగ సమస్యల పట్ల తమ వంతు కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సహాయాలు నాన్ ఫార్మింగ్ రైతులకు అందుతుండగా, అల్పదాయ కౌలురైతులకు చేరడం లేదని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ఇదే కొనసాగితే రాష్ట్రంలో కౌలు రైతులు వ్యవసాయానికి దూరమై, మన భూములు బీడువారే ప్రమాదం ఎదురు కాగలదన్నారు. భూయజమానుల హక్కులకు భంగం కలుగకుండా కౌలు రైతులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న నిర్ణయాలకు భూ యజమానులు సహకరించాలని కోరారు. రైతులు, అధికారుల మధ్య అన్నదమ్ముల్లాంటి అనుబంధం ఏర్పడితే, అధిక శాతం సమస్యలు స్థానికంగానే పరిష్కారమవుతాయన్నారు. దేశ వినియోగ, ఎగుమతి అవసరాలకు మించిన ఉత్పాదన వల్ల ధర రాని పంటలుకు బదులుగా లాభసాటు పంటల సాగుకి మారాల్సిన అవసరం ఉందని మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి రైతులకు సూచించారు. జిల్లా రైతులు తెలిపిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో కాకినాడ ఎంపి వంగా గీతా, రాజ్య సభ సభ్యులు మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రైతాంగ సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. జిల్లాలో రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అరమరికలు లేకుండా వివరించారని, వాటి సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.

ఈ చర్చా వేదికలో వివిధ ప్రాంతాలు, రంగాల రైతులు తమ సమస్యలను వివరించగా, వాటిపై ఆయా శాఖల అధికారులు రైతులకు వివరణ ఇచ్చారు.

రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యులు రామరావు, చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డియం పుష్పమణి, జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ, సెరికల్చర్ అధికారి రామరాజు, జిల్లా పశుసంవర్థక అధికారి డా.సూర్యప్రకాషరావు, ఎల్డిఎం ప్రసాద్, డిసిసిబి సిఈఓ ఆర్.వి.నరశింహారావు, ట్రాన్స్ కో ఈఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**చర్చలో రైతులు తెలిపిన సమస్యలు:**

మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాలలో రైతలకు సూచనలు ఇచ్చేందుకు వ్యవసాయ అధికారి మినహా ఇతర అధికారులు హాజరు కావటం లేదు. పిపిసి కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యానికి 21 రోజులకు చెల్లింపు చేయడం వల్ల చిన్న, సన్నకారు రైతలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. వారం, పది రోజుల్లో ఈ చెల్లింపు జరిగేలా చూడాలి. కూరాడ, తుల్యభాగ, బిక్కవోలు, సామర్లకోట డ్రెయిన్లలో పూడిక తీసి ముంపు సమస్యను నివారించాలి. రాయితీ పై పంపిణీ చేస్తున్న వ్యవసాయ యంత్రాల సంఖ్యను పెంచడం, రైతు గ్రూపులతో పాటు వ్యక్తిగత రైతులకు కూడా యంత్రాలను పంపిణీ చేయాలి. బెల్లం తయారీ చెరుకు రైతులకు శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలి, బెల్లం తయారీలో డీజిల్ మోటార్ల బదులు, విద్యుత్ మోటార్లు వాడేందుకు టెంపరరీ కరెంట్ కనెక్షన్లు కల్పించాలి. ఉపాధి హామీ పథకం క్రింద ఏలేరు కాల్వల్లో పూడిక తీయించాలి. ఏలేశ్వరం మండలంలోని నల్లతమ్మయ్యచెరువుకు డ్రెయిన్ ఏర్పాటు. జిల్లాలో చెరుకు, కరపెండలం సాగు విస్తీర్ణం తగ్గిపోకుండా రైతులకు కనీస మద్దతు ధర, రాయితీలు కల్పించాలి. సాంకేతిక కారణాల వల్ల పంటల భీమా చెల్లింపులు అందని రైతులందరికీ సత్వరం సొమ్ము అందేలా చూడాలి. ఆక్వా రైతులకు తగిన ధర లభించేలా చూడాలి. సెరికల్చర్ రైతులు పట్టుగూళ్లు అమ్ముకోవడంలో ఎదురౌతున్న ఇబ్బందులను తొలగించాలి.

## దేవాలయాల అభివృద్ధిలో భజన మండలి

దేవాలయాల అభివృద్ధిలో భజన మండళ్లు కీలక పాత్ర పోషించడం అభినందనీయమని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ,వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు కొనియాడారు. గురువారము ఇక్కడ మధుసూదన్ నగర్ లో శ్రీ వైభవ వెంకటేశ్వర కోలాటం భజన మండలి గ్రూప్ సభ్యులకు గంట్ల శ్రీనుబాబు చేతుల మీదుగా చీరలు పంపిణి చేశారు

ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ భక్తుల్లో ఆధ్యాత్మిక భక్తి భావం పెంపొందించేందుకు భజన మండళ్లు ఎనలేని కృషి చేస్తున్నాయన్నారు. తిరుపతి దేవస్థానం నుంచి సింహాచలం ఆలయం వరకు ఎన్నో భజన మండళ్లు నిరంతరం పలు అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులు మన్ననలు పొందుతున్నాయన్నారు. వీరంతా భక్తి భావం పెంపొందించుకోవడంతో పాటు మరోవైపు ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత వారికి లభిస్తుంది అన్నారు.. దేవాలయాలు భజన మండళ్లుకు మరింతగా ప్రోత్సహించాలని శ్రీనుబాబు ఆకాంక్షించారు.. భజన మండలికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షురాలు చిక్కాల గీతా కుమారి, కార్యదర్శి ఇరోతి శశి సభ్యులు జ్యోతి, సరళ, మంగవేణి, వెంకటలక్ష్మి హేమలత, పద్మ కనక వరలక్ష్మి, లోవ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## "తెలుగు సూర్యుడు" సి.పి. బ్రౌన్

జయంతి వేడుకలను విశాఖ పౌర గ్రంథాలయంలో... పరవస్తు పద్యపీఠం మరియు తెలుగుదండు ఆధ్వర్యవంలో నిర్వహించారు. పలువురు కవులు, కవయిత్రులు పాల్గొని పద్యాలు, కవితలతో బ్రౌన్ మహాశయుని కీర్తించి బహుమతులు అందుకున్నారు.

కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, దానశీలి డా॥ సూరపనేని విజయ కుమార్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ... తెలుగు వారికి చిరస్మరణీయులయిన పాశ్చాత్యుల్లో బ్రౌన్ ఒకరని, తెలుగు భాషా సాహిత్యాలు నిర్లక్ష్యానికి గురైన కాలంలో ఒంటి చేతి మీదుగా తెలుగు సాహిత్యాన్ని బతికించి నిలబెట్టారని, బ్రౌన్ దొర 1798 నవంబర్ 10వ తేదీన కలకత్తాలో జన్మించారని, 1884 డిసెంబరు 12వ తేదీన ఇంగ్లాండులో కన్నుమూశారని తెలియజేశారు.

కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా, వక్తలుగా ఆచార్య వెలమల సిమ్మన్న, డాఎం డి.వి. సూర్యారావు పాల్గొన్నారు. బ్రౌన్ గారి జీవితము-వ్యక్తిత్వము అనే అంశంపై సూర్యారావు గారు మాట్లాడుతూ ... తెలుగు

ప్రజలంతా నాకు గురువులే అని చెప్పుకున్న బ్రౌన్ దొర, కడప, బందరు, గుంటూరు, రాజమండ్రి ఇంకా ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వాధికారిగా అనేక కీలక పదవులు నిర్వహించారని, ఎక్కడ పని చేసినా ... తెలుగు గ్రంథాలు సేకరించడం, పండితులతో మైత్రి సాగించి, కడపను తన కార్యక్షేత్రంగా చేసుకొని తెలుగు

భాషకు పట్టంకట్టిన మహనీయుడని, బ్రౌన్ గుణపక్షపాతి పొగడ్తలకు లొంగక, హిందువుల ఆచారవ్యవహారాల్లో జోక్యంచేసుకొనక, తన సంపాదనలో ఎక్కువ భాగం గ్రంథాలు ప్రచురణకు, దాన ధర్మాలకు ఖర్చు చేసేవాడని, కొన్ని విషయాల్లో అతని పని తీరు బ్రిటీష్ అధికారులకు ఆగ్రహం కలిగించేదని తెలియజేశారు.

ఆచార్య వెలమల సిమ్మన్న గారు సి.పి. బ్రౌన్ గారి సాహిత్య సేవ పరిశోధనల గురించి విపులంగా వివరించారు. ఆయన మాట్లాడుతూ... ఖండాంతరాల్లో తెలుగు భాషా సాహిత్యాలకు ఎనలేని గౌరవ స్థానాన్ని తెచ్చి పెట్టిన మహోన్నత సాహితీమూర్తి బ్రౌన్ దొరగారని, అమూల్యమైన తాళపత్ర గ్రంథాలను సేకరించి, సంస్కరించి, పరిష్కరించి, ముద్రించిన ఆదర్శ ప్రాయుడని, బ్రౌన్ దొర పెళ్లి చేసుకోలేదని, రేయింబవళ్ళు తెలుగు భాషా సాహిత్యాలే ఊపిరిగా జీవించిన ధన్యజీవి అని కొనియాడారు.

కార్యక్రమంలో చిన్న సూరి, ధర్మావతి, పంతుల లలిత, కామేశ్వర శర్మ, సారిపల్లి మంగామణి, సత్యమాధవి, సుబ్రహ్మణ్యం తదితరలు పాల్గొని కవితా పఠనం చేశారు. కార్యక్రమాన్ని భాషాభిమానులు పి. ఆనందరావు, నాగుల శ్రీనివాస్, జగత్ రావు, ధనంజయ తదితరుల సహకారంతో ... పద్యపీఠం %a% తెలుగుదండు వ్యవస్థాపకులు పరవస్తు ఫణిశయన సూరి నిర్వహించారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### భద్రతా చర్యల దృష్ట్యా ఏయూ ఆర్చి వైపు వాహనాల రాకపోకలు నిషేధం

హెూటల్ వద్ద ఎడమ వైపు తిరిగి చిన్న వాల్తేరు మీదుగా ఆంధ్ర యూనివర్సిటీ ఇన్ గెట్ అవుట్ గేట్ వద్దకు చేరి, అక్కడ నిర్దేశించిన ప్రదేశములో పబ్లిక్ ని దింపవలెను. అక్కడ దిగిన పబ్లిక్, శ్రీ కృష్ణ దేవరాయ హాస్టల్ ప్రక్కగా, ఓల్డ్ సిబిఐ కాంపౌండ్ రోడ్ను లో నడిచి సభా ప్రాంగణం చేరవలెను. (దూరం 500 మీటర్లు మాత్రమే ). అనంతరం ఖాళీ బస్సులు సి ఆర్ రెడ్డి సర్కిల్ మీదుగా, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా ఏపీఐఐసీ గ్రౌండ్ లో పార్కింగ్ చేయవలెను.

విశాఖపట్నం ఈస్ట్ నియోజక వర్గం నుండి వచ్చు బస్సులు అప్పుఘర్ మీదుగా బీచ్ రోడ్ గుండా కురుపాం జంక్షన్ చేరి, కుడి వైపు తిరిగి పెద్ద వాల్టేరు జంక్షన్ వద్ద ఎడమ వైపు తిరిగి ఆర్ సి డి హాస్పిటల్ జంక్షన్ వద్ద నిర్దేశించిన ప్రదేశములో పబ్లిక్ ని దింపి ఖాళీ బస్సులను ఈస్ట్ పాయింట్ కాలనీ మీదుగా జి సి సి నుండి బీచ్ రోడ్ వరకు పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసుకొనవలెను.

కావున సాధారణ ప్రయాణికులు ఆ దినము పై రోడ్లన్ని ఉదయం 5 గంటల నుండి మధ్యాన్నం 3 గంటల వరకు రద్దీగా ఉండే అవకాశం ఉన్నందున వీలైనంత వరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, అత్యవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించి, ట్రాఫిక్ పోలీసు వారికి సహకరించవలసినదిగా ట్రాఫిక్ పోలీసు వారు కొరడమైనది.ముఖ్యంగా తేదీ.12న గౌరవనీయులు భారత ప్రధాన మంత్రి బహిరంగ సభకు వచ్చు ప్రముఖులకు ప్రత్యేకమైన రూట్ ను కేటాయించడమైనది. అనగా నోవాటెల్, సర్క్యూట్ హౌస్ నుండి సెవెన్ హిల్స్ హాస్పిటల్ కుడి వైపు నకు తిరిగి గొల్లలపాలెం జంక్షన్ మీదుగా ఆశీలమెట్ట మీదుగా స్వర్ణభారతి స్టేడియం వద్ద వారికి కేటాయించిన ప్రత్యేకమైన రహదారి గుండా ప్రయాణించి మద్దిలపాలెం ఏ యు ఆర్చి వద్దకు చేరుకోగలరని, ఇందుకు అనుగుణంగా ముందు రోజు రాత్రి బస చేయదలచిన వారు పై రహదారికి అనుకూలంగా విడిది ఏర్పాటు చేసుకున్నట్లయితే ఎటువంటి అసౌఖర్యానికి గురికారని తెలియపరచడమైనది.

వివిధ వాహనాల ద్వారా (బస్సులు, కార్లు మొదలగు) సభస్థలికి వచ్చు వాహనదారులకు సంబంధిత రూట్ మాప్ కూడా ఇవ్వడమగుచున్నది. కావున ట్రాఫిక్ వారికి ప్రజలంతా సహకరించవలసినదిగా పత్రికా ముఖంగా తెలియచేయడమైనది.

ప్రముఖుల రాకపోకల రహదారి భద్రతల దృష్ట్యా మరియు నోవోటెల్, సర్క్యూట్ హౌస్, స్వర్ణ భారతి స్టేడియం రోడ్ ద్వారా సభకు వచ్చు సంధర్భంగా ఆ దినము లిఅనగా తేదీ.12-11-2022 ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు శ్రీకాకుళం, విజయనగరం నుండి విశాఖపట్నం మీదుగా అనకాపల్లి వైపు వెళ్ళు అన్నీ రకాల భారీ వాహనాలను ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం మీదుగా అనకాపల్లి వైపుగా మళ్లించబడును. అదే విదంగా అనకాపల్లి నుండి శ్రీకాకుళం, విజయనగరం వైపు వెళ్ళు అన్నీ రకాల భారీ వాహనాలను లంకెలపాలెం, సబ్బవరం, పెందుర్తి, ఆనందపురం మీదుగా మళ్లించబడును.

12ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు ప్రధానంగా మద్దిలపాలెం మరియు ఆంధ్ర యునివర్సిటి పరిసర ప్రాంతాలైన పెద్ద వాల్తేరు కురుపాం సర్కల్ నుండి త్రీటౌన్ పోలీ స్టేషన్ వైపు, స్వర్ణ భారతి నుండి మద్దిలపాలెం వైపు, మద్దిపాలెం నుండి పిఠాపురం, మంగాపురం కాలనీ వైపు ఎటువంటి సాదారణ వాహనాలకు అనుమతిలేదు అని తెలిపారు.

నగరం లో ప్రముఖులు పర్యటనలు, వారి భద్రతల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధించమైనది. కావున ప్రజలు పోలీసు వారికి సహకరించగలని, అత్యవసర పరిస్థితులలో బయటకు రావలసి వచ్చినపుడు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించవలెనని ట్రాఫిక్ పోలీసు వారు కోరడమైనది..

### మోడీ టూర్‌లో దొంగల హడావుడి : పురంధేశ్వరి

ఈ ముఖ్యమంత్రి దానిలో అవినీతి ఎలాగో వెతుకుతారని, వివాదాలు సృష్టించి, భయపెట్టి భూములు కాజేస్తున్నారని విమర్శించారు. భూరక్ష, భూహక్కు పథకం పేరుతోనూ భూకబ్జాయే చేస్తున్నారన్నారు.పెందుర్తిలో 40 ఎకరాల భూకబ్జా చేసిన మంగళ కృష్ణ ఎవరు? ఎన్ని కేసులున్నాయి అని ప్రశ్నించారు. విశాఖలో పులివెందుల కబ్జా బ్యాచ్ తిష్ట వేసిందని, భూములు ఆక్రమణలు కాపాడాల్సిన ప్రభుత్వమే కబ్జా చేస్తుందన్నారు. సిట్ నివేదిక బయటకు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు.

## అనకాపల్లి జిల్లాలో విస్తృత దాడులు:

### సారాయి, గంజాయి స్వాధీనం

6.170 కేజీల అక్రమ గంజాయిని, మధ్యవర్తులు సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 44 మందిపై కేసులు నమోదు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 14 మందిపై కేసులు నమోదు చేశారు.

ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 358 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.76,280/- లను విధించారు.

ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 28 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటి వరకు 5,07,540 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,87,430 మంది తో రిజిస్ట్రేషన్ చేయించారు.

కార్తీకమాసం సందర్భంగా పిక్నిక్ జరిగే ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాలతో పోలీసు అధికారులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.

జిల్లా పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, ఈవ్ టీజర్ లకు కౌన్సిలింగ్ చేయడం, గ్రామదేవతల పండగ బందోబస్తు నిర్వహిస్తూ, ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామస్తులకు సైబర్ క్రైమ్స్, ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు.

**పంచాంగం**

శుక్రవారం 11-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : బ. తదియ రా. 08.19
నక్షత్రం : మృగశిర పూర్తి
వర్జ్యం : ఉ. 11.17 ల 01.02




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607


## శ్రీ నూకాంబిక హుండీ ఆదాయం సుమారు 49 లక్షలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లిలో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. జూలై 14నుండి అక్టోబర్ 10 వరకు119 రోజులకు గాను హుండీ నగదు.. 49,44,723/- బంగారం.. 77 గ్రాములు 250 మిల్లి గ్రాముల, వెండి 2 కేజీ లు, 350 గ్రాములు వచ్చింది. విరివిగా వచ్చిన విదేశీ కరెన్సీ దుబాయ్ 10 దిర్హమ్స్, ఒమాన్ 100 బైసాలు, యూఎస్ఏ డాలర్లు 41, మాల్దీవ్ లు దేశం 70 రూపియాలు, సింగపూర్ 2 డాలర్ లు, మలేషియా 200 రింగిట్స్, ఆస్ట్రేలియా దేశం 15 డాలర్లు, ఇంకా రష్యా తదితర దేశాలకు చెందిన 69 నాణేములు వచ్చాయని ఆలయ ఈవో ఎస్ చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా దేవాదాయ శాఖ అధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్, దేవాదాయ ఇన్స్పెక్టర్ శ్రీధర్. తదితరులు పాల్గొన్నారు.

## 2 కి.మీ నడిచి.. జగన్నాథుడి సన్నిధికి రాష్ట్రపతి

ఒడిశాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా పూరీ జగన్నాథుడి సన్నిధికి ఆమె కాలినడకన వెళ్లారు. చాపర్ దిగిన తర్వాత.. ప్రజలకు అభివాదం చేస్తూ దాదాపు 2 కి.మీ మేర నడిచి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రహదారి వెంట రాష్ట్రపతికి ఘన స్వాగతం లభించింది.

## మలేరియా డెంగ్యూ వ్యాధులపై అవగాహన సదస్సు



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు పరిధి 11వ సచివాలయం పరిధి శ్రీకృష్ణాపురంలో జోన్ 2 జోనల్ కమిషనర్ బి.రాము, వార్డు ఇంచార్జ్ కెల్ల సత్యనారాయణతో కలిసి స్థానిక ప్రజలకు మలేరియా డెంగ్యూ వ్యాదుల నివారణ కోసం అవగాహన కల్పించారు .

ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ ఇంట్లో తడి చెత్త పొడి చెత్త వేరుచేసి జీవీఎంసీ వాహనాలకు అందించాలని, అలాగే డ్రై డే పాటించి నీటి ట్యాంకులు శుభ్రపరిచి, నీటి నిల్వలు లేకుండా ఉంచాలని అన్నారు. అలాగనే ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నివారణకు కృషిచేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమం ఏసిపి శాస్త్రి,ఏఈ అప్పాజీ శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మలేరియా సిబ్బంది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట రెడ్డి భాస్కరరావు బాబురావు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్-5 జోన్ నోటిఫికేషన్‌పై హైకోర్టును ఆశ్రయించిన రైతులు

**అమరావతి:** ఆర్-5 జోన్ నోటిఫికేషన్‌పై రైతులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఆర్-5 జోన్ ఏర్పాటుపై రేపు మ.12 గంటల లోపు గ్రామ సభలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆర్-5 జోన్ ఏర్పాటుకు సంబంధించి సీఆర్డీఏ ప్రతిపాదనను ప్రత్యేక అధికారి ఆమోదించారని న్యాయవాదులు పేర్కొన్నారు. అలాగే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామ సభ నిర్వహించకుండా అభిప్రాయాలు తీసుకోవడం చట్ట విరుద్ధమని పిటిషనర్ తరపు లాయర్ వాదించారు. దీంతో గ్రామ సభలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 11-11-2022


## మనుషుల్లో మూడు రకాల వాళ్లుంటారు

ఐహిక సుఖం కోరుకునేవారు
పరం చాలనుకునేవారు
ఇహపర సుఖాలు రెండూ కోరుకునేవారు.

పరసుఖం అంటే మోక్షం. మోక్షం కావాలని కోరుకున్నా అది అందరికీ ప్రాప్తించదు. ఎన్నేళ్లు సాధన చేసినా, తపస్సు చేసినా రుషులందరికీ మోక్షం లభించలేదు. అందుకు పూర్వజన్మ సుకృతమూ ఉండాలి. ఈ జీవితంలో చేసే అవిరళ కృషీ ఉండాలి.

భారతీయ దార్శనిక క్షేత్రంలో మోక్షం అద్వితీయమైన పరమార్థం. ప్రపంచంలోని ఏ ఇతర ధర్మచింతనలోను కనిపించని ప్రాధాన్యం మోక్షానికి మన సనాతన ధర్మచింతనలోనే గోచరిస్తుంది. దేశంలోని సర్వ సంప్రదాయాల దర్శనమిది. చింతన అనేది అన్ని రకాలైన సత్యాన్వేషణకు పునాది. జీవితంలోని అన్ని లోపాలను సవరించి, దుఃఖాలనుంచి విముక్తి కలిగించే మార్గమే చింతన. అప్పుడే శాశ్వతానందపథం గోచరిస్తుంది. అదే మోక్షం. చతుర్విధ పురుషార్థ ఫలాల్లో మోక్షమే అగ్రేసర స్థానంలో నిలబడి ఉంది. మానవుడి చరమలక్ష్యం మోక్షప్రాప్తి. భారతీయ తత్వదర్శనంలో మోక్షం పరమోత్కృష్ట మూల్యం, సర్వశ్రేష్ఠ పురుషార్థం. దార్శనికులు ఆస్తికులు, నాస్తికులుగా విభిన్న అభిప్రాయాలు కలవారుగా ఉన్నప్పటికీ, భారతీయ సంప్రదాయాలన్నీ ఏకగ్రీవంగా మోక్షాన్నే సమర్థిస్తాయి. జీవితానికి చరమలక్ష్యంగా అంగీకరిస్తాయి. మోక్షం ఆత్మకు సంబంధించింది. నాస్తిక సంప్రదాయాన్ని అనుసరించిన బౌద్ధ దర్శనం కూడా మోక్ష సిద్ధాంతాన్ని నిర్ద్వంద్వంగా సమ్మతించింది. మోక్షానికి బౌద్ధం 'నిర్వాణం' అని పేరు పెట్టింది. అన్ని బంధాలు, దుఃఖాలు తీరిపోవటమే నిర్వాణం. మోక్షేచ్ఛకు నిర్వచనం కూడా దాదాపు అదే. జైనమతమూ మోక్ష సిద్ధాంతాన్నే చరమ లక్ష్యంగా భావిస్తుంది. మోక్షప్రాప్తికి సమ్యక్ జ్ఞానం, సమ్యక్ దర్శనం, సమ్యక్ చరిత్ర ఆవశ్యకమని చెబుతుంది.

మోక్షం నిరానందస్థితి. ఇది తత్వజ్ఞానం వల్ల లభిస్తుంది. న్యాయ ధర్మ సిద్ధాంతాల అనుసారం తత్వజ్ఞానమంటే ఆత్మను శరీరం, మనసు ఇంద్రియాల నుంచి వేరుగా తెలుసుకోవడం. ఈ జ్ఞానం పఠన, శ్రవణ, మనన విధి ధ్యాసలవల్ల కలుగుతుంది. ఇవే మోక్షమార్గాలు. మోక్షం కోరుకునే జాతిలో ఏ అరిష్టమూ, అశుభమూ చోటు చేసుకోలేదు. విశ్వశాంతికి అటువంటి జాతే సర్వదా సహకరిస్తుంది.

సాంఖ్య-యోగ దర్శనాలను అనుసరించి మోక్షమంటే కైవల్యం. దుఃఖం నుంచి సర్వులకూ విముక్తి కలిగించేది అదే. కైవల్యంలో సుఖం కూడా ఉండదు. అంటే అది శుద్ధచైతన్యావస్థ. ఈ స్థితి జ్ఞానంవల్లనే సిద్ధిస్తుంది. మోక్షసాధనాల్లో సర్వోత్కృమైన సాధనం భక్తే. భక్తి వల్లనే అంతర్యామి అనురాగం, ఆశ్రయం లభిస్తాయి. అద్వైతం జ్ఞానానికి ప్రాధాన్యమిస్తుంది. విశిష్టాద్వైతం భక్తికి ప్రాముఖ్యమిస్తుంది.

స్థూలంగా మోక్షం అంటే సమర్పణభావం. ఇది అంత సులువు కాదు. అది ఒక పావన భావన. అందులో నిరహంకారం, వినయం, శ్రద్ధ, ప్రేమ, విశ్వాసం నిండుగా ఉండాలి. అత్యంత ప్రియతముణ్ని ఆత్మసమర్పణ చేసుకొమ్మంటాడు వాసుదేవుడు. ఆ ప్రియతముడే అర్జునుడు.

అత్యంత దుర్లభమైన ఈ మానవ జన్మ లభించాక కూడా మోక్షప్రాప్తికి యత్నించని, తపించని మానవుడు మూఢుడు. జడుడు, మహాపాపి. పాపానికైనా, పుణ్యానికైనా ఈ శరీరం సహకరించాల్సిందే కద! అందుచేత సత్కర్మల కోసమే ఈ శరీరాన్ని స్వస్థతతో కాపాడుకోవాలి. ముక్తి కోసం ధ్యానయోగాల్ని, ధ్యానయోగాల కోసం జ్ఞానాన్ని, జ్ఞానం కోసం ధర్మాన్ని పరిరక్షించుకోవాలి. ధర్మాచరణ కోసం శరీరాన్ని ఆరోగ్యవంతంగా సంరక్షించుకోవాలి. కనుక మోక్షప్రాప్తికి శరీరారోగ్య పరిరక్షణ అత్యావశ్యకం, అనివార్యం.

'ఇది నాది' అనుకుంటే మనిషి బంధాల్లో చిక్కుకుంటాడు. 'ఇది నాది కాదు' అనుకుంటే మోక్షార్హుడవుతాడు. సాంసారిక వాసనలతో నిండి ఇంద్రియచాపల్యం కలిగించే కర్మలు చేస్తున్న మానవుడికి పరమ తత్వజ్ఞానం అవగాహన కాదు. త్రికరణ శుద్ధిగా పవిత్రుణ్ని చేసే విద్యే విద్య. అటువంటి విద్యనే సాధకుడు హస్తగతం, మనోగతం చేసుకోవాలి. దాన్ని ఆచరణతో సమన్వయపరచుకోవాలి. దాన్ని జీవనలక్ష్యంగా స్వీకరించాలి. అందుకు సద్గురువు సహకారం అనివార్యం. ప్రాణ, మానమోహాలు వీడి, మమతాను బంధాలు త్యజించి, ధర్మవ్రతుడై ఏకాగ్రతతో ప్రణవం జరిపించి, జితేంద్రియుడై, ఐహిక శృంఖలాల నుంచి విముక్తి పొందడమే మోక్షం. అటువంటి మోక్షానికి మనసు దర్పణమై ప్రకాశిస్తుంది. అందులో విశ్వపురుషుడి ప్రతిబింబమే ప్రభాసిస్తుంది. ఆ అలౌకిక దర్శనానుభూతే మోక్షం!

మాతృత్వం అణువణువునా నింపుకోవడం కూడా అర్థవంతమైన మోక్షం.

## బోయవాల్మీకి, బెంతు ఒరియలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** జీవో నెంబర్, 3 చట్టబద్ధత కల్పించాలని నూతన అటవీ పాలసీ విధానం రద్దు చేయాలని గిరిజన సంఘం ముద్రించిన కరపత్రాలను అరకు వేలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేట్ దండకరణ్య కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు కరపత్రాలుపంపిణీ చేయడం జరిగింది గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న ఎస్ఎఫ్ఐ మండల గర్ల్స్ కన్వీనర్ ,ఎస్ గంగలి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన గిరిజనులకు అన్యాయం జరుగుతుంది అన్నారు రాయలసీమ బి సి, ఎ జాబితాలో ఉన్న బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుటకు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ నియమిస్తూ జీవో నెంబర్ 52, జారీ చేసింది సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధిచెందిన గిరిజనే తరులను ఎస్టీ జాబితాలో చేర్చడం వలన నిజమైన ఆదివాసులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుంది ఉద్యోగ ఉపాధి రాజకీయంగా వెనుకబడిన గిరిజనులకు అన్యాయం జరుగుతుందన్నారు బోయ వాల్మీకులను చేర్చుటకు అర్హత లేదు జీవో నెంబర్,3కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి వలన గిరిజనులకు అన్యాయం చేశారన్నారు గిరిజన ప్రాంతంలో 100% ఉద్యోగాలు కల్పించే జీవో నెంబర్,3 కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడమే జీవో నెంబర్ 3 రద్దయింది అన్నారు నూతన అటవీపాలసి విధానం రద్దు చేయాలని గిరిజనులను అడవి నుంచి దూరం చేసే ప్రయత్నాలుతో కేంద్ర ప్రభుత్వం నూతన అటవీ నూతన అడవి పాలసీ విధానం విధానం ముందుకు తెచ్చింది ఈ నూతన అడవి పాలసీ విధానం వెంటనే రద్దు చెయ్యాలి గిరిజన చట్టాలు హక్కులు అమలు చేయాలన్నారు గిరిజన కొండలను ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే గిరిజన సంఘం ఎస్ఎఫ్ఐ గిరిజనులను ఐక్యంగా చేసి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు పి కృష్ణ కే ధనలక్ష్మి ఉమ్మ మహేశ్వరి విద్యార్థినిలు హేమ వసంత అఖిల తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులపై దాడి చేసిన వ్యక్తిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు : బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు శరభ వేమన బాబు పై దాడి చేసిన బోగస్ ఎస్టి రాంప్రసాద్ పై ఎస్టి ఎస్సి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని అరకు పార్లమెంట్ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం పాడేరు జిల్లా పార్టీ కార్యాలయం పాడేరు ఎస్పి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బీజేపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు కలెక్టర్ అందుబాటులో లేనందున కలెక్టర్ కార్యాలయం సూపర్డెంట్ కి వినతి పత్రం అందించారు,అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ ఒక ఆస్థి తగదా కు పెద్ద మనిషి గా వెళ్లిన బీజేపీ నేత వేమన బాబు పై బోగస్ ఎస్టి ఐనా రామ్ ప్రసాద్ దాడి చెయ్యడం హేయమైన చర్య అన్నారు, ఈ దాడి లో బీజేపీ నేత తీవ్రంగా గాయపడి ఆసుపత్రి లో చేరారని, ఈ దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చెయ్యడం లో పాడేరు ఎస్. ఐ, సి. ఐ ఆలసత్వం వహించడం తో జిల్లా ఎస్పి గారికి పిర్యాదు చెయ్యటం తో ఎట్టకేలకు నిందితుడిని పోలీస్లు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారాని పేర్కొన్నారు, నిందితుడు రామ్ ప్రసాద్ బోగస్ సర్టిఫికెట్ లతో ఎస్టి గా చలామణి అవుతూ పాడేరు లో భూదందా నిర్వహిస్తున్నారని ఆరోపించారు, కావున బోగస్ ఎస్టి రామ్ ప్రసాద్ బోగస్ సర్టిఫికెట్ లను సంబంధిత అధికారులు వెంటనే రద్దు చేసి, పోలీస్ శాఖ అతనిపై ఎస్సి. ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు, లేనిచో భవిష్యత్తు లో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న మన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఏం. శాంత కుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడ కృష్ణ రావు, బీజేపీ పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, రాఘవేంద్రరావు,కురుస రాజారావు, బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జ్ పెనుమాక రవికుమార్, లీగల్ సెల్ కన్వీనర్ సాయి సుబ్రహ్మణ్యం, బీజేవైఎం నాయకులు ఏం. గోపాల పాత్రుడు, పాంగి మత్స్య కొండ బాబు,వైఎస్ బోస్,మహిళా నేత సత్యవతి, పార్వతమ్మ రాజేశ్వరి, అర్జున్ రెడ్డి, అరిమెల రాజు, వంతల రామచంద్ర, శెట్టి రాజు, వంతల లక్ష్మణ్, శ్రీను, జయరాం, వాడపల్లి అబ్బులు 11 మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు నేరుగా కాఫీ పంటలకు బోర్డు నుండి నేరుగా డబ్బులు చెల్లింపు చెయ్యాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా లో కాఫీ రైతులకు నేరుగా కాఫీ బోర్డు ద్వారా కాఫీ పంటలకు అభివృద్ధి నిధులు వారి బ్యాంకు ఖాతాలకు డబ్బులు చెల్లించాలని కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు కురుసా ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు, బుధవారం ఆయన మినిములూరు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు గ్రామంలో గల కాఫీ (సి టీ) ఆఫీసు దగ్గర మినీ కాఫీ బోర్డ్ సమావేశం డిప్యూటీ డైరెక్టర్ రాకెట్ జయంత్ గోస్ అద్యర్యం సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యాతులుగా కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు

1. కురుసా ఉమామహేశ్వర రావు, 2.జయత్తి ప్రభాకర్. 3తాంగుల విశ్వనాథం పాల్గొన్నారు ఈ సందర్భంగా కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గల 11 మండలాల కాఫీ అభివృద్ధి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, సిబ్బంది కొరత కొరకు కాఫీ సిబ్బంది ఇబ్బందులు, అభిప్రాయలు తెలిసుకున్నారు ,మరియు రైతుల సంఖ్య తారుమారు చేస్తున్నట్టు తెలుకున్నారు, కేంద్ర కాఫీ బోర్డు రైతులకు ఇస్తున్న కాఫీ అభివృద్ధి నిధులు పాడేరు ఐటీడీఏ కి కేంద్ర కాఫీ బోర్డు నిధులు 6 కోట్ల 98 లక్షలు నిధులు రైతులకు ఇప్పటి వరకు ఇవ్వకుండా నిధులు 3 ఏళ్ళు గా ఒక్క కాఫీ రైతులకు అభివృద్ధి పనులు చేసుకోడానికి డబ్బులు జమా ఖర్చులు చూపకపోవడంతో ఆయన మండిపడ్డారు, కాఫీ రైతులకు కాఫీ విత్తనాలు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడం లేదు అని కనీసం నర్సరీ నుండి మొక్కలు కూడా కాఫీ బోర్డు సరఫరా చెయ్యడం లేదని ఆయన అన్నారు,ఇకపై కాఫీ బోర్డు నేరుగా డబ్బులు చెల్లించేలా బోర్డులో తీర్మానం చేయాలని ఆయన సూచించారు, ఈ సమావేశంలో డైరెక్టర్స్ ఎస్ ఎల్ ఓ విష్ణు , జె ఎల్ ఓ రమణ. ఈ ఐ రమేష్ మరియు కాఫీ రైతులు సిబ్బంది పాల్గొన్నారు

## పెండింగ్‌లో ఉన్న పోలీసు ఇ-చలానాలు రద్దు చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా ఆటో, మోటార్ వాహనాలపై పెండింగ్ లో ఉన్న పోలీసు ఇ-చలానాలు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ ,వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ )డిమాండ్ చేసింది

గురువారం స్థానిక రామచంద్ర థియేటర్ వద్ద శ్రీ కనక దుర్గ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు . ధర్నా నుద్దేశంచి ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వై. ఎన్. భద్రం, ఆటో సంఘం జిల్లా కన్వీనర్ కోన. లక్ష్మణ, కో. కన్వీనర్ కోరిబిల్లి. జగదీష్ మాట్లాడుతూ ఆటో రంగాన్ని పి ఎఫ్, ఈ. ఎస్. ఐ, పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటోలపై జరిమానాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ. నెం-21 రద్దు చేయాలి.

ఫైనాన్సర్స్ సిండికేట్ వ్యవస్థ కార్మికుల వద్ద నుండి వడ్డీలకు చక్ర వడ్డీలు వసూలు చేస్తున్న తీరును అరికట్టాలని, బ్యాంకులు ద్వారా ఆటో కార్మికులకు వడ్డీలేని ఋణాలు ఇప్పించాలి.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న గోతుల రోడ్లను పక్కాగా వేసి ప్రజలు ప్రాణాలకు రక్షణ కల్పించాలని డీజిల్ పెట్రోలు వంటగ్యాస్ విద్యుత్ ఇంటి పన్ను చెత్త పన్ను లు రద్దుచేసి ఆటో డ్రైవర్ల కుటుంబ సభ్యులకు జీవన ఉపాధి కల్పించాలని ఆటో అండ్ మోటార్ వాహనాలపై పెంచిన గ్రీన్ టాక్స్ రోడ్ టాక్స్ టోల్ పంజా ఫీజులు సిఎన్‌జి గ్యాస్ ధరలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పక్కి. రమేష్, ఆటో సంఘం నాయకులు కుర్రం. నాగరాజు, నాయుడు, శ్రీనివాసరావు, పైడి రాజు, జగదీష్, శివ, వెంకటరమణ, శ్రీను, పరమేష్, నాగేంద్ర, అప్పారావు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** పెదగంట్యాడ 75 వ వార్డు 33 లక్షల 75 వేల రూపాయలతో పాత అయ్యన్న పాలెం, నీలపు వీధి, దాసరి వీధి, ఎస్సీ కాలనీ రోడ్లు డ్రైనేజీలు గాజువాక నియోజవర శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకి ప్రభుత్వం కార్యక్రమంలో వార్డ్ లో తిరిగేటప్పుడు స్థానిక సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే గడపగడపకు నిధులతో ఆ సచివాలయం ప్రాంతంలో ఉన్న వార్డు సమస్యలను వెంటనే పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల జారీ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వార్డ్ లో పేద బడుగు బలహీన వర్గాల కోసం శ్రమించి పనిచేస్తుందని ఏ ఒక్క సమస్య ఉన్నా సరే ఎమ్మెల్యే దృష్టికి వార్డుల సమస్యలు తీసుకురావాలని తక్షణమే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్పిడి పరదేశి, 75 వ వార్డు అధ్యక్షుడు,గొందేసి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), పులి రమణారెడ్డి, గొందేసి మహేష్ రెడ్డి, ధర్మల శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ కొయ్య భారతి, గొందేసి పెద్దిరెడ్డి, పెట్టా రెడ్డి, ములకలపల్లి వెంకటేష, గొందేసి అప్పల రెడ్డి, గొందేసి నాగు, గేదెల మధుసూదన్ రెడ్డి, గొందేసి ప్రభాకర్ రెడ్డి, వానపల్లి ప్రసాద్, ముల్లి ఆనంద్, వేంపాడు పెంటయ్య రెడ్డి,గొందేసి సుమన్, ప్రదీప్ చంద్, నాగరాజు, పెద్దాడ సోమనాయుడు, నామాల పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంపత్ వినాయక ఆలయ కట్టడానికి సహాయం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 74 వ వార్డు పరిధి దయాల్ నగర్ ప్రాంతంలో శ్రీ శ్రీ శ్రీ సంపత వినాయక మరియు పంచముఖ ఆంజనేయ స్వామి, అయ్యప్ప స్వాముల ఆలయ నిర్మాణం గ్రామ కమిటీ, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ నిర్మాణంలో భాగంగా అదే ప్రాంతానికి చెందిన ఒక భక్తుడు సుమారు 10టన్నుల ఇసకను ఆ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి చేతులమీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సంధర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణంలో స్వచ్ఛందంగా భక్తులు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించడం వల్ల స్వామివారి కరుణ కటాక్షాలు ఉంటాయని విజ్ఞప్తి చేశారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాంబమూర్తి, నేలపురెడ్డి, రావడం అప్పారావు, కాకి రాజు, బాలకృష్ణ, సాయి, నాగమణి, వరలక్ష్మి, లక్ష్మి, భాను, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వివేకానంద సంస్థలో ప్రతీనెల రెండవ గురువారం ఉచిత వైద్య శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, వన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకానంద సంస్థలో, ప్రతి నెల రెండవ గురువారం ఉచితంగా బీపీ షుగర్ చెకప్ లు చేసి, మందులు ఇవ్వడం జరుగుతుంది . వివేకానంద ఆశ్రమ వాసులతో పాటు చుట్టుపక్కల పేద రోగులకు , అలాగే నడవలేని పేషెంట్లను వీల్ చైర్ లో తీసుకువచ్చిన పేషెంట్ కు, డాక్టర్ సూర్య తేజ గారు ఆమె దగ్గరికి వెళ్లి స్వయంగా ట్రీట్మెంట్ చేసి బీపీ ,షుగర్ చెకప్ చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సూర్య తేజ గారు మాట్లాడుతూ రోగులు అప్రమత్తంగా ఉండాలని, మందులు ప్రతిరోజు సరిగా వాడాలని, వేలకు భోజనం చేస్తూ, ప్రతిరోజు వ్యాయామం కూడా చేయాలని సూచించారు. నీ వైద్య శిబిరానికి వచ్చిన పేషెంట్లకు శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు అల్పాహారం మరియు టి లను అందించడం జరిగింది. ప్రతి నెల నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు గారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఏజ్ కేర్ ఫౌండేషన్ సిబ్బంది ప్రసాద్ నాయుడు, రమణ గారు, కిరణ్, సుమతి, అంబికా మరియు స్వాతి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు సహకరించాలి




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఖరీఫ్ సీజన్ లో రైతు నుండి ధాన్యం కొనుగోలుకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మిల్లర్లను కోరారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రైతులకు సమస్యలు తలెత్తకుండా ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలన్నారు. గోనె సంచులు (గన్ని బ్యాగులు), రవాణా చార్జీలు విషయంలో సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పది లక్షల గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉన్నందున రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యం మేరకు గన్నీ బ్యాగుల సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం రైతులు గన్నీ బ్యాగులు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. రైతులు పండించిన ఏ ఒక్క ధాన్యం గింజ పక్క జిల్లాలకు తరలిపోకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు. గత ఏడాది ధాన్యం కొనుగోలులో గన్ని బ్యాగులకు సంబంధించిన బకాయిలు చెల్లించాలని జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు కొత్త కోట రమేష్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2019- 20 సంవత్సరం రవాణా ఛార్జీలు ప్రకారం చెల్లిస్తే లారీ ట్రాన్స్పోర్ట్ కు గిట్టుబాటుకాదని వాసు ట్రాన్స్పోర్ట్ యజమాని తెలపగా ఇతర జిల్లాల్లో లారీ రవాణా ఛార్జీలు ఎంతమేరకు చెల్లిస్తున్నది పరిశీలించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఎమ్.శశి కుమార్ ను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎమ్.దేవుల నాయక్, జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి ఎల్.అశోక్ కుమార్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి శూలాల మహోత్సవ గోడ పత్రికలు ఆవిష్కరించిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక చిన రాజుపేట శ్రీ చౌడేశ్వరి సాంభ శివ దేవాలయం కమిటీ వారిచే ఈనెల 21న నాల్గవసోమవారం ఘనంగా నిర్వహించే శ్రీ చౌడేశ్వరి సాంభ శివ శూలముల,మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన గోడ పత్రికలు కరపత్రాలను అనకాపల్లి ఎంపీడాక్టర్ బి.వి.సత్యవతి ఆవిష్కరించారు. ఎంపీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంపీసత్యవతి మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర గల ఈ సాంభ శివ శూలముల మహోత్సవము దేవాంగ కులము వారే అనాది కాలము నుండి జరుపుతుంటారని ఆనాడు శివ భక్తులు శూలములు శరీరాలకు గుచ్చుకొని శివ తాండవ నృత్యాలు చేస్తారని అలాగే వివిధ రకాల వేష ధారణలతో శివుని ఆరాధించు కుంటారని అన్నారు. సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేష న్ అధ్యక్షులు బల్లా నాగభూష ణము మాట్లాడుతూ ఈ సాంభ శివ శూలముల కార్యక్రమం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 2 గంటల వరకు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నా మని భక్తు లందరూ విశేషం గా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమము లో.సాంభశివ దేవాలయ కమిటీ సభ్యులు బాసిన బాల గురూజీ,మావూరి నూకేశ్, వేమన సంతోస,మానెం సతీశ్,బూడిద శివ,మావూరి వెంకటేశ్వర రావు,ఉజ్జి సత్యనారాయణ,రొబ్బి మల్లేశ్వర రావు,వినకోట నీలేశ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్ పై అమ్ ఆద్మీ పార్టీ గురి!

**న్యూడిల్లీ:** గుజరాత్ పై అమ్ ఆద్మీ పార్టీ గురి పెట్టింది. 20 ఏళ్ళుగా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రం,పార్టీ పెద్దల సొంత రాష్ట్రం, మామూలు చాయ్ లాను ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిని చేసిన రాష్ట్రం,డబ్బుల చెట్టులను సృష్టించే బడాబాబుల జన్మక్షేత్రం, మహాత్మాగాంధీ వంటి మహనీయుడు, మొరార్జీదేశాయ్ వంటి మాననీయుడికి జన్మనిచ్చిన ప్రాంతం గుజరాత్.మరి కొద్ది రోజుల్లోనే అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. మిగిలిన మరికొన్ని రాష్ట్రాల్లోనూ 2022, 23లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సివుంది. వీటన్నిటి తర్వాత 2024లో దేశ సార్వత్రిక ఎన్నికలు కూడా జరగనున్నాయి. అన్నీ కలిసి వస్తే ముందుగానో ఆ తర్వాతో జమిలి ఎన్నికలను నిర్వహించే అవకాశాలు కూడా లేకపోలేదు.ప్రధాని నరేంద్రమోదీ పదే పదే బలంగా చెప్పేవాటిల్లో జమిలి ఎన్నికలు కూడా ప్రధానమైనవి.ఇటీవల విడుదలైన పలు ఉపఎన్నికల ఫలితాల్లో బిజెపికి అన్నిచోట్ల ఘన విజయమే లభించింది. ఇంటగెలిచి రచ్చ గెలవడం అనుభవమైన నరేంద్రమోదీ,అమిత్ షా ద్వయానికి గుజరాత్ ఎన్నికల్లో గెలుపు అన్నింటి కంటే ప్రధానమైన విషయం.ఏదో బోటాబొటిగా గెలవడం కాక నిరుడుకు మించిన గెలుపును సొంతం చేసుకోవలన్నది ప్రధానమైన లక్ష్యం.దీనిని సాకారం చేసుకోనేందుకు అన్ని విద్యలు, అన్ని శక్తులు ప్రయోగిస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు.ఇప్పటికే ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులన్నింటినీ అక్కడే స్థాపిస్తున్నారు. మిగిలిన ఏ రాష్ట్రంలో లేనట్లుగా కోట్లాది రూపాయల నిధులు గుజరాత్ లోనే కుమ్మరిస్తున్నారు. డిసెంబర్ 1,5 తేదీల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటన కూడా విడుదల చేసింది.డిసెంబర్ 8వ తేదీన అందరి జాతకాలు బయటపడతాయి.ఈ నేపథ్యంలో, తాజాగా దిల్లీ పార్టీ కార్యాలయంలో అగ్రనేతలంతా సమావేశమయ్యారు. గెలుపే లక్ష్యంగా వ్యూహరచనలు ప్రారంభించారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపెంద్ర పటేల్, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుసీఆర్ పాటిల్ కూడా అగ్రనేతలతో భేటీ అయ్యారు.ఎన్నికల వ్యూహంలో భాగంగా ఈసారి సీనియర్లను పక్కన పెడుతున్నట్లు సమాచారం.75ఏళ్ళు పైబడిన వారికి ఎట్లాగూ టిక్కెట్లు ఇవ్వరు.ఆ నిబంధన గతంలో వచ్చిందే. ఈసారి యువతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు భావించాలి. ఎన్నికలలో పాల్గొన కుండా దూరంగా ఉంటామని పలువురు సీనియర్ నేతలు ప్రకటించారు కూడా.వీరిలో మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ,మాజీ ఉపముఖ్యమంత్రి నితిన్ పటేల్,సీనియర్ శాసనసభా సభ్యుడు భూపేంద్ర సిన్హా వంటివారు ఉన్నారు. కాంగ్రెస్ ను వదిలి బిజెపిలో చేరిన పాటీదార్ ఉద్యమ నేత హార్దిక్ పటేల్ ను బరిలోకి దింపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా పటేల్, ఇటీవల తీగల వంతెన కూలిన



సమయంలో సేవలందించిన కాంతిలాల్ అమృతీయ మొదలైనవారికి సీట్లు కేటాయించే అవకాశం ఉంది. అన్ని స్థానాలకు నిలిపే అభ్యర్థులను ఈరోజు రేపట్లో ఖరారు చేసి అధికారికంగా ప్రకటించే పరిస్థితులు కనిపిస్తు న్నాయి. గుజరాత్ అసెంబ్లీలో మొత్తం 182 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.నిరుడు ఎన్నికల్లో బిజెపి 99చోట్ల గెలిచింది.కాంగ్రెస్ కూడా గట్టిపోటీ ఇచ్చి 77స్థానాల్లో గెలుపును సొంతం చేసుకుంది.ఆ తర్వాత పరిణామాల్లో కాంగ్రెస్ నుంచి 12 మంది బిజెపిలోకి దుమికారు.

ఆకర్ష్ మంత్రలో భాగంగా ఈ ఫిరాయింపులు జరిగాయని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.అలా బిజెపి బలం 99 నుంచి 111కు చేరుకుంది.హార్దిక్ పటేల్ వంటి ఉద్యమ నేతలు కూడా కాంగ్రెస్ ను వీడి బిజెపిలో చేరడంతో కాంగ్రెస్ మరింత బలహీన పడింది.ఈ ఐదేళ్లల్లో ముఖ్యమంత్రులను మార్చినప్పటికీ సొంత రాష్ట్రమనే ప్రేమ, దేశంలో ప్రతిష్ఠ తగ్గకూడదనే భయంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ రాష్ట్రానికి సంపూర్ణమైన సహకారాన్ని అందించారు. పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారనే విమర్శలు వచ్చినా ఆయన లెక్క చేయలేదు. కేంద్ర ప్రభుత్వంలోనూ కీలకమైన భూమికలు పోషించే అధికారగణం కూడా గుజరాతీయులనే పేరుమోసినా ఆయనేమీ పట్టించుకోలేదు. రాష్ట్రంలో 20ఏళ్ళుగాబిజెపి ప్రభుత్వం అధికారంలో ఉంది.ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకత రావడం సర్వ సాధారణమైన అంశం. కానీ, ఆ వ్యతిరేకత పార్టీని దెబ్బతీయకుండా ఉండడం కోసం ప్రధాని నరేంద్రమోదీ,అగ్రనేత అమిత్ షా శత విధాలా ప్రయత్నిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ బలహీనమైన నేపథ్యంలో అక్కడ బలాన్ని పెంచుకోవాలని

అమ్ ఆద్మీ పార్టీ చూస్తోంది.ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూఆ పార్టీ అగ్రనేత కేజ్రీవాల్ ప్రజలను దువ్వే ప్రయత్నం గట్టిగా చేస్తున్నారు. భారత్ జోడో యాత్ర పేరుతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్టీకి కొత్త రక్తం ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ పార్టీకి కొత్త జాతీయ అధ్యక్షుడుగా ఇటీవలే మల్లికార్జున ఖర్గే కుర్చీలో కూర్చున్నారు.ఈ ఎన్నికలు ఆయన నాయకత్వానికి పెద్ద సవాల్.గత ఎన్నికల్లో మంచి ఫలితాలు దక్కించుకొని ప్రధాన ప్రతి పక్షంగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ పరువును కాపాడాల్సిన బాధ్యత ఖర్గే పైన వుంది.క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పెద్దగా ప్రగతి సాధించిన దాఖలాలు కనిపించడం లేదు.అమ్ ఆద్మీ పార్టీకి కొన్ని సీట్లు దక్కే అవకాశాలను కొట్టి పారెయ్యలేం.మిగిలిన పరిస్థితులు ఎలా ఉన్నా, ప్రస్తుత వాతావరణం బట్టి ప్రజలు మళ్ళీ బిజెపికి పట్టం కట్టవచ్చునని అంచనా వెయ్యవచ్చు.ప్రజల్లో బిజెపిపై తీవ్ర వ్యతిరేకత వచ్చి, కాంగ్రెస్ పైనో,అమ్ ఆద్మీ పైనో కొత్తమోజు పెరిగితే తప్ప బిజెపికి ఢోకాలేదు. గుజరాత్ ఫలితాలు రాబోయే ఎన్నికల గతిని మారుస్తాయనడంలో సందేహం లేదు.

# హెచ్ఎం టీ.కృష్ణారావుని సస్పెండ్ చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కురుకుట్టి విద్యార్థునులపై హెచ్ఎం టి.కృష్ణారావు లైంగిక వేధింపుల సంఘటన జరిగి రెండు నెలలు గడుస్తున్న నేటికీ ఉన్నతాధికారులు సస్పెండ్ చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ విద్యార్థి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం పార్వతీపురం స్థానిక గిరిజన సామాజిక భవనంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి పండు అధ్యక్షతన జరిపిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి రాజశేఖర్, మండల గర్ల్స్ కన్వీనర్ సిహెచ్ శిరీష, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.టి.నాయుడు, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సీతారాం, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పి రంజిత్, సాయి బాబా, గిరిజన సమైక్య సంఘం నాయకులు సీతారాం, గిరిజన యువజన సంఘం చిన్నారావు రైతు కూలీ సంఘం నాయకులు సీతారాం, కృష్ణ, ఏఐకేఎంఎస్ నాయకులు బొత్స నర్సింగరావు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ సాలూరు మండలం, కురుకుట్టి గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులపై జరిగిన సంఘటన చాలా బాధాకరమని, లైంగిక వేధింపులకు పాల్పడిన కృష్ణారావును రాజకీయ నాయకుల అండదండలతో ఉన్నతాధికారులు కవచంలా కాపాడుతున్నారని విమర్శించారు. ఈ వైఖరి గిరిజన విద్యార్థినులపై తీవ్ర ప్రభావం చూపుతోందని వాపోయారు. ఇప్పటికే భయభ్రాంతులకు గురైన ఒక విద్యార్థి కూడా చదువు మానేసిన పరిస్థితి వాటిలిందని తెలిపారు. ఇదే తీరు కొనసాగితే భవిష్యత్తులో గిరిజన బాలికలు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఎదురవుతుందని అన్నారు ఎస్ఎఫ్ఐ పర్యటనలో బయటపడ్డ ఈ సంఘటనను కప్పిపుచ్చుడానికి ఉన్నతాధికారులు అనేక ప్రయత్నాలు చేపట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. విద్యార్థి గిరిజన సంఘాలు విచారణ చేపట్టాలని కొన్నాళ్లపాటు డిమాండ్ చేపడుతుంటే నేటికి విచారణ చేపట్టి వారం రోజులు గడుస్తున్న కమిటీ నివేదికను బట్టబయలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కృష్ణరావు, ఉన్నత అధికారులు విద్యార్థులపై ఎన్నో బెదిరింపులకు పాల్పడినప్పటికీ విద్యార్థులు వాస్తవాలను కమిటీ ముందు ప్రవేశపెట్టారని, సాక్షాధారాలు బలంగా ఉండబట్టే కృష్ణరావును ఎలాగైనా కాపాడాలనే ప్రయత్నంలో భాగంగానే నివేదికను విడుదల చేయకుండా అధికారులు కాళీయాపన చేస్తున్నారని అన్నారు. ఇది చాలా దుర్మార్గమని వెంటనే లైంగిక వేధింపులకు పాల్పడిన హెచ్ఎం టి కృష్ణారావును సస్పెండ్ చేయాలని, ఆర్డీవో సమక్షంలో చేపట్టిన విచారణ కమిటీ నివేదికను వెంటనే విడుదల చేయాలని, కృష్ణారావును అరెస్ట్ చేసి నిర్భయ దిశ పోక్స్ చట్టాల కింద కేసు నమోదు చేయాలని, ప్రతి బాలికల పాఠశాలలలో ప్రభుత్వం మహిళా రక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిహెచ్ సింహాచలం, కే భాస్కర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గజరాజుల ప్రమాదం లేకుండా అప్రమత్త చర్యలు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గజరాజుల వల్ల ప్రజలకు ఎటువంటి ప్రమాదం లేకుండా అప్రమత్త చర్యలు తీసుకుంటున్నామని అటవీ పరిధి అధికారి పి.త్రినాథరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏనుగులు సంచరిస్తున్న పరిసర గ్రామాల్లో ముందుగానే దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. అటవీ సిబ్బంది, ఎలిఫెంట్ ట్రాకర్స్, బేస్ కేంప్ వాచర్లు ఒక గ్రూప్ గా ఏర్పడి ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. గజరాజులతో గండం శీర్షికన ఒక దిన పత్రికలో ప్రచురితమైన వార్తకు త్రినాథ రావు స్పందిస్తూ పార్వతీపురం పరిధిలో పంట నష్ట పోయిన 2,434 మంది రైతులకు రూ.1,58,55,630 లను నష్టపరిహారం అందజేసామని అన్నారు. 251 మంది రైతులకు చెల్లించాల్సిన రూ.1,99,08,200 నిధులు విడుదలైన వెంటనే చెల్లిస్తామని వివరించారు. గజరాజుల దాడిలో గాయాలపాలైన 5 మందికి రూ. 3,85,852 లను, మరణించిన 5 మందికి రూ. 20 లక్షలు చెల్లించామని, ఇంకో రూ.5 లక్షలు చెల్లించాల్సి ఉందని అన్నారు. దాడిలో మరణించిన 8 ఆవులు, దూడలకు రూ.1.25 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలోనే వాటిని బాధితులకు చెల్లిస్తామని తెలిపారు. బలిజపేట మండలం మిర్తివలస గ్రామంలో రెండు ఆవులు మృతి చెందాయని వాటి విలువ రూ.91 వేలుగా పశుసంర్ధక వైద్యులు నిర్ధరించారని, నివేదిక సమర్పించడం జరిగిందని ప్రకటనలో వివరించారు.









# గిరిజనుల హక్కులను కాలరాసిన వైసిపి ప్రభుత్వం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం రాష్ట్ర ఎస్టీ సెల్ సమావేశం జరిగింది. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దొన్ను దొర, ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు బద్రి చిన్నబ్బాయి దొన్ను దొర , నాగ జగదీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్ గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయ ఉద్యోగాల అన్ని నూటికి నూరు శాతం గిరిజనులకే ఇవ్వాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తెలుగుదేశం పార్టీ హయాంలో జీవో నెంబర్ 3 ద్వారా గిరిజనులకు నూటికి నూరు శాతం ఉద్యోగాలు ఇచ్చారని గిరిజనుల పట్ల సానుకూలతగా గత ప్రభుత్వం చంద్రబాబునాయుడు వ్యవహరిచారని కానీ సదరు జీవోని ప్రస్తుత జగన్ రెడ్డి ప్రభుత్వం తూట్లు పొడుస్తూ గిరిజనులకు తీవ్ర నష్టాన్ని అన్యాయాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తపరిచారు. గత ప్రభుత్వాల గిరిజనులకు సమస్యలు పరిష్కారం అయ్యాయని నిరుద్యోగ సమస్య చాలా వరకు తీరిందని ప్రస్తుత ప్రభుత్వం భిన్నంగా వ్యవహరించడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని సమావేశం ప్రభుత్వాన్ని దుయ్యబెట్టింది. 2020 ఏప్రిల్ 20 ఎస్టీలకు రిజర్వేషన్లు వారి జనాభా ప్రాతిపదికన ఆరు శాతం పెంచరాదని కారణంతో జీవో నెంబర్ మూడు నీ సుప్రీంకోర్టుని కొట్టివేసింది. జగన్ రెడ్డి అసమర్థత ప్రభుత్వం ఇంతవరకు సుప్రీంకోర్టుల దీనిపై రివ్యూ పిటిషన్ వేసే బాధ్యతను తీసుకోకపోవడం అన్యాయం అని గిరిజనుల హక్కులను కాలరాసే విధంగా ఉందని తక్షణం ప్రభుత్వం స్పందించి సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రివ్యూ పిటిషన్ వేయాలని సమావేశం తెలిపింది. పక్క రాష్ట్రమైన తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టు లో రివ్యూ పిటిషన్ వేసి గిరిజనులు ఆదుకుంది. చోడవరం నియోజవర్గం, మాడుగుల, నర్సీపట్నం, పాయకరావుపేట, తదితర నియోజకవర్గంలో నాన్ షెడ్యూల్ గిరిజన ప్రజలను షెడ్యూల్ ప్రాంతాలుగా ప్రకటించి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సకల సౌకర్యాల్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# వేమన పద్యాలను అందుబాటులోకి తెచ్చిన ఘనత బ్రౌన్ దొరకే దక్కుతుంది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వేమన పద్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి చేసిన ప్రయత్నం కారణంగా ఎందరిలోనో తెలుగు భాషా సాహిత్య పిపాసను రేకెత్తించిన ఘనత సిపి బ్రౌన్ కే దొరుకుతుందని తెలుగు దేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు అన్నారు. తాళపత్ర ప్రతులలో ఉన్న పద్య కావ్యాలను పరిష్కరించి కాగితాల మీదకు ఎక్కించిన ఘనత సిపి బ్రౌన్ దే.తెలుగు భాషలో వచ్చిన ప్రామాణిక నిఘంటువు బ్రౌన్ రచించిన బ్రౌనియం అనడంలో అతిశయోక్తి లేదని వెంకటరావు అన్నారు. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగు సాహిత్య రచనలోను, తెలుగు భాషాభివృద్ధిలోను, ఎందరో తెలుగు భాషావేత్తలు, తెలుగు ప్రజలు వివిధ రకాలగా సహకారం అందించారని బ్రౌన్ లేఖల ద్వారా తెలుస్తుందని విదేశీయులు పూర్వం మన తెలుగు భాషని జెంటూ అని పిలిచేవారని బ్రౌన్ ఈ జంటూ అనే పదాన్ని నిరసన తెలిపాడని తెలుగు అనే పదాన్ని ప్రచారం లోకి తీసుకొచ్చారని వెంకటరావు తెలిపారు. ప్రజా కవి వేమన కవితా స్ఫూర్తిని తెలుగువారి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు బ్రౌన్. అటువంటి మహనీయుని జయంతి సందర్భంగా ఘనమైన నివాళులు వెంకటరావు అర్పించారు. బ్రౌన్ దొర లాంటి ఆంగ్లేయులు వేమన మహాకవి రచనలను ప్రపంచానికి చాటి చెప్పారని అటువంటి వేమన విగ్రహాన్ని కడప యూనివర్సిటీలో తొలగించి జగన్ రెడ్డి ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని పెట్టారని ఇప్పటికే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి రాజశేఖర్ రెడ్డి పేరు తో బోర్డులు పెట్టారని ఇటువంటి దుర్మార్గ చర్యలకు వైసీపీ ప్రభుత్వం పాల్పడుతుందని వెంకటరావు ఘాటుగా విమర్శించారు.

# కుల దూషణ చేసిన సంఘటనపై ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించకపోవడం శోచనీయం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** అమనాం గ్రామ ఎస్సి సాయి గణేష్ పై అదే గ్రామంలో ఉంటున్న ఆధిపత్య కులాలకు చెందిన వ్యక్తులు కులదూషణ చేసిన సంఘటన గూర్చి బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు స్పందించక పోవడం శోచనీయమని భీమిలి ఎం.పి.పి దంతులూరి. వాసురాజు అన్నారు.భీమ్ సేన వార్ భీమిలి జోన్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర బాధిత కుటుంబాలు మరియు స్థానిక సంఘాలు పెద్ద ఎత్తున తమ నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా భీమ్ సేన వార్ ప్రధాన సలహాదారు ఎస్.ఆర్.వేమన మాట్లాడుతూ సంఘటన జరిగి నేటికి 45 రోజులు కావస్తున్నా పోలీసు అధికారులు ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు ను నమోదు చేయకపోవడం వెనుక ఎటువంటి ఒత్తిడిలు ఉన్నాయో అర్థం కావడం లేదని ఆధిపత్య కులాలకు చెందిన చుక్క.రాజేష్ ,హేమంత్ ,రాజశేఖర్ లు ఆ వ్యక్తి యొక్క బైక్ ను తగలబెట్టేటప్పుడే ఎట్రాసిటీ కేసు వర్తిస్తుందని ఎందుకంటే ఎస్సి, ఎస్టీ యాక్ట్ 2018 ఎమాండ్మెంట్ ప్రకారం ఎస్సి వ్యక్తుల ఆస్తులను ధ్వంసం చేసిన కేసు వర్తిస్తుందని అయిన పోలీసు అధికారులు కేసు పెట్టకుండా తాత్సారం చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. భీమిలి జోన్ సభ్యులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ సమస్య పై న్యాయం జరిగే వరకు మండల దళిత సంఘాల సహకారంతో పోరాడతామని అన్నారు. ఈ నిరసన ను ఇప్పటికి ఆపమని నేను ఎం.ఎల్.ఏ గారితో మాట్లాడి ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేసి తప్పకుండా కేసును నమోదు చేయిస్తానని లేకుంటే భవిష్యత్తు కార్యాచరణ లో మీతో నేను నిరసన తెలుపుటకు భాగస్వామిని అవుతానని కావున ఈరోజు కి ఈ నిరసన కార్యక్రమం నిలుపుదల చేయమని ఎం.పి.పి భాగస్వామ్య సంఘాలను కోరినారు. ఈ కార్యక్రమంలో భీమ్ సేన వార్ ఉపాధ్యక్షుడు దుర్గారావు ,బాలక్రిష్ణ ,స్థానిక భీమిలి భీమ్ సేన వార్ నాయకులు దత్తి. శ్రీను, రవి, మహేష్, సుబ్బారావు, స్థానిక దళిత మహిళా నాయకురాలు భాగం. లక్ష్మిమరియు స్థానికులు పాల్గొన్నారు.

## నేడు ఆదిమూలం బ్రదర్స్
# ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** నేడు శ్రీ మణికంఠస్వీట్స్ & ఎంఎఫ్. సి. సంస్థల అధినేత ఆదిమూలం బ్రదర్స్ ఆధ్వర్యంలో తగరపువలస గోస్తనీనది పక్కన శివాలయం దగ్గర ఉన్న స్థలంలో పడిపూజ, సన్నిధానం కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంఎఫ్ సి సంస్థ యజమాని ఆదిమూలం నాగరాజు తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమల వెళ్ళినట్లుగా ప్రతీ ఒక్క స్వామి కి అనిపించే విధంగా పూజా కార్యక్రమం ఉంటుందని,పూజా కార్యక్రమం ను గురుస్వామి ఆకెళ్ళ నర్సింహామూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నట్లు చెప్పారు. పడిపూజ కార్యక్రమం ను శ్యామల నంద నాథ చే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పడిపూజ,సన్నిధానం కార్యక్రమంలో 18 మెట్లును ఏర్పాటు చేసి స్వాములు శబరిమల అయ్యప్పమెట్లు ఎక్కే విధంగా ఏర్పాటు చేసి స్వాములకు దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. నిజంగా అయ్యప్పస్వామి ఆలయంలోకి వచ్చామా అనేవిధంగా ఈ కార్యక్రమం ఉంటుందనీ చెప్పారు.

పంచామృతాలు తో అభిషేకాలు స్వామి వారికి జరుగుతాయనీ చెప్పారు. గ్రంధి సురేష్ స్వామి మాట్లాడుతూ సుమారు 5 వేలు మంది స్వాములు,భవానీలు, శివ మాలధారులు వస్తారనీ అన్నారు. అయ్యప్ప స్వామి18 మెట్లుఏర్పాటు చేసి స్వాములను ఎక్కిం చడం ఇక్కడ జరగబోయే పడిపూజ కార్యక్రమంలో ప్రత్యేకత అనీ అన్నారు. గణపతి,లక్ష్మీ, అయ్యప్ప ,శివుడు,కుమారస్వామి మండపాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మధ్యలో అయ్యప్ప స్వామి వారిని ఏర్పాటు చేస్తామనీ అన్నారు. ఈ సన్నిధానం కార్యక్రమంలోరాజమాతంగి ఉపన్యాసకులు గా వ్యవహరిస్తారనీ,గాయకులు గురుస్వామి ప్రయాగ చక్రవర్తి వ్య వహరించనున్నట్లు చెప్పారు. స్వాములు,భవానీలు అందరూ దర్శించుకోవాలని అన్నారు.

# జగనన్న గృహాలను పక్కాగా నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘంలో 2,000 నూతన గృహాల పక్కా నిర్మాణము చేపట్టడమే తమ ప్రభుత్వం ప్రధాన లక్ష్య అర్బన్ హౌసింగ్ పై జరిపిన సమీక్షలో స్పష్టం చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు పురపాలక సంఘంలో ప్రతి లబ్ధిదారుడు గృహ నిర్మాణం చేపట్లాలి అనేదే తమ ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం అందుకు వారికి అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు.ప్రభుత్వం ప్రధాన అశయం పేద ప్రజల సొంత ఇంటికల నెరవేర్చడానికే పురపాలక సంఘంలో త్వరిత గతిని ఇల్ల నిర్మాణాలు వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు 28 వార్డులలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తెలుసుకున్న ప్రజలందరి ఇల్ల సమస్యల పరిష్కారానికి అనుగుణంగానే ఏ నిర్ణయం అయినా ఎమ్మెల్యే జోగారావు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణ గ్రంథము)

**పందొమ్మిదవ రోజు పారాయణము**

**సప్తమాధ్యాయము**

నారదుడు చెబుతున్నాడు: పృథు భూపాలా! కార్తీక వ్రతస్థుడైన పురుషుడు పాటించవలసిన నియమాలను చెబుతాను విను.

**కార్తీక వ్రతస్థులకు నియమములు**

ఈ వ్రతస్థుడు - మాంసము, తేనె, రేగుపండ్లు, నల్లావాలు, ఉన్మాదకాలను భుజించకూడదు. పరాన్న భుక్తి - పరద్రోహం - దేశాటనలు త్యజించాలి. తీర్థయాత్రలు మాత్రం చేయవచ్చును. దేవ బ్రాహ్మ గురు రాజులును, స్త్రీలను, గోవ్రతస్థులను దూషించకూడదు. అవి సెనూనెను, నువ్వులనూనెను, విక్రయాన్నమును, నింద్యవ్యంజనే యుక్త భోజనమునూ, దూషితాహారమునూ విసర్జించాలి. ప్రాణి సంబంధిత మాంసచూర్ణాలనూ, ఆమ్ల సంబంధితాలైన నిమ్మకాయలు కొట్టిల వంటి హీనధాన్యాలనూ, చద్ది అన్నాన్ని స్వీకరించకూడదు. మేక, గేదె, ఆవు- వీటి పాలు తప్ప మరే ఇతర ప్రాణుల ఆమిష సంబంధ క్షీరాలనూ స్వీకరించకూడదు.

బ్రాహ్మణులచే అమ్మబడే రసాలను భూజాతలవణాలను విసర్జించాలి. రాగి పాత్రలలో వుంచిన పంచగవ్యం, చిన్న చిన్న గుంటలలో వుండే కుళ్లు దైవానికి నివేదించబడని అన్నం - ఈ మూడూ మాంసతుల్యాలుగా చెప్పబడుతున్నాయి. గనుక వాటిని విసర్జించాలి. బ్రహ్మచర్యాన్నీ భూశయనాన్ని పాటించాలి. ఆకులలోనే భోజనము చేయాలి. నాలుగవ ఝామున భుజించడమే శ్రేష్ఠం. ఈ కార్తీక వ్రతస్థుడు, ఒక్క నరక చతుర్దశినాడు తప్ప తక్కిన దీక్షా దినాలలో తైలాభ్యంగనం చేయకూడదు. విష్ణువ్రతం చేసేవారు - వంకాయ, గుమ్మడికాయ, వాకుడుకాయ, పుచ్చకాయలను విసర్జించాలి. బహిష్ఠలతోనూ, మ్లేచ్ఛులతోనూ, వ్రతభ్రష్ఠులతోనూ వేదత్యక్తులతోనూ సంభాషించ కూడదు. అటు వంటి వారి ఎంగిలికాని, కాకులు తాకిన ఆహారాన్నిగాని, ఆశ ఔచ సంబంధితాహారంగాని, ఒకసారి వండి మరల ఉడికించినది గాని, మాడు పట్టిన అన్నాన్ని గాని తినకూడదు. తన శక్తి కొలదీ విష్ణు ప్రీతికై కృచ్ఛాదులను చేయాలి. గుమ్మడి, వాకుడు సురుగుడు, ముల్లంగి, మారేడు, ఉసిరిక, పుచ్చ,



కొబ్బరికాయ, ఆనప, చేదు పొట్ల, రేగు, వంకాయ, ఉల్లి - వీటిని పాడ్యమి ఆదిగా పరిత్యజించాలి. కార్తీక మాసంలో కూడా ఉసిరికాయను తినకూడదు. ఇవేగాక, ఇంకా కొన్నింటిని కూడా వర్జించాలి. మరి కొన్నిటినీ బ్రహ్మార్పణం చేసి భుజించాలి.

ఈ కార్తీక మాసంలో చేసినట్లే, మాఘమాసంలో కూడా చేయాలి.

కార్తీక వ్రతాన్ని యధావిధిగా ఆచరించే భక్తులను చూసి - యమదూతలు సింహాన్ని చూసిన ఏనుగు వలె పారిపోతారు. వంద యజ్ఞాలు చేసిన వాడు కూడా స్వర్గాన్నే పొందుతున్నాడు. కాని కార్తీక వ్రతస్థుడు మాత్రం వైకుంఠాన్ని పొందుతున్నాడు. కాబట్టి - యజ్ఞ యాగాదుల కన్న కార్తీక వ్రతం గొప్పదని తెలుసుకోవాలి. ఓ రాజా భూలోకంలో వున్న పుణ్య క్షేత్రాలన్నీ కూడా, కార్తీక వ్రతస్థుని శరీరమందే వుంటాయి. విష్ణ్వాజ్ఞావశవర్తులైన ఇంద్రాదులందరూ, రాజును సేవకులు కొలిచినట్లుగా, ఈ వ్రతస్థుడినీ సేవిస్తారు. విష్ణు వ్రతాచరణపరులు ఎక్కడ పూజింపబడు తూంటారో, అక్కడి నుంచి గ్రహ, భూత పిశాచ గణాలు పలాయన మంత్రాన్ని పఠిస్తాయి. యధావిధిగా కార్తీక వ్రతం చేసే వారి పుణ్యాన్ని చెప్పడం చతుర్ముఖుడైన బ్రహ్మకు కూడా సాధ్యము కాదు. ఈ కార్తీక వ్రతాన్ని విడువకుండా ఆచరించేవాడు తీర్థయాత్రలు చేయవలసిన అవసరమే లేదు.

**సప్తమోధ్యాయస్సమాప్త : (ఏడవ అధ్యాయము సమాప్తము)**

**అష్టమాధ్యాయము**

ప్రజారంజనశీలా! పృధున్పపాలా! ఇక, ఈ కార్తీక వ్రతోద్యాపనా విధిని సంగ్రహంగా చెబుతున్నాను విను.

**ఉద్యాపనావిధి**

విష్ణు ప్రీతి కోసమూ వ్రతసాఫల్యత కోసమూ - కార్తీకశుద్ధ చతుర్దశినాడు వ్రతస్థుడు ఉద్యాపనం చేయాలి. తులసిని స్థాపించి దాని చుట్టూ తోరణాలు గలది, నాలుగు ద్వారాలు కలదీ, పుష్ప వింజామరలచే అలంకరింపబడినదీయైన శుభప్రదమైన మండపాన్ని ఏర్పరచాలి. నాలుగు ద్వారాల వద్దా - సుశీల, పుణ్యశీల - జయ, విజయులనే నలుగురు ద్వారపాలకులను మట్టితో ఏర్పరచి - వారిని

ప్రత్యేకంగా పూజించాలి. తులసి మొదట్లో నాలుగు రంగులు గల ముగ్గులతో 'సర్వతోభద్రం' అనే అలంకారాన్ని చేయాలి. దానిపై పంచరత్న సమన్వితము -నారికేళ సంయుక్తమూ అయిన కలశమును ప్రతిష్ఠించి - శంఖ చక్ర గదా పద్మధారీ పీతాంబరుడూ, లక్ష్మీసమేతుడూ అయిన నారాయణుని పూజించాలి. ఇంద్రాది దేవతలను ఆయా మండలాలలో అర్చించాలి. శ్రీ మహావిష్ణువు ద్వాదశి రోజున నిద్రలేచి, త్రయోదశినాడు దేవతలకు దర్శనమిచ్చి, చతుర్దశినాడు పూజనీయుడై వుంటాడు కనుక, మానవుడు ఆ రోజున నిర్మలచిత్తుడై ఉపవాసముండి, విష్ణుపూజను విధివిధానంగా ఆచరించాలి.

గురువు ఆజ్ఞ ప్రకారం శ్రీహరిని సువర్ణరూపమందు ఆవాహన చేసి, షోడశోపచారాలతోనూ పూజించి, పంచభక్ష్య భోజ్యాలనూ నివేదించాలి. గీతవాద్యాది మంగళధ్వనులతో ఆ రాత్రి నుండి సేవించుచు మరునాడు ప్రాతఃకాలకృత్యాలు నెరవేర్చుకొని, నిత్యక్రియలను ఆచరించాలి. పిదప - నిష్కల్మషాంతరంగుడై హోమం చేసి, బ్రాహ్మణ సమారాధన చేసి, యధాశక్తి దక్షిణలు ఇవ్వాలి. ఈ విధంగా వైకుంఠ చతుర్దశినాడు ఉపవసించిన వాడూ, విష్ణుపూజ చేసిన వాడూ తప్పక వైకుంఠాన్నే పొందుతున్నాడు.

'ఓ బ్రాహ్మణులారా! మీరు సంతోషించుట చేత నేను విష్ణ్వనుగ్రహమును పొందెదను గాక! ఈ వ్రతాచరణ వలన - గత ఏడు జన్మలలోని నా పాపములు నశించును గాక! నా కోరికలు తీరునుగాక. గోత్ర వృద్ధి స్థిరమగును గాక" అని

బ్రాహ్మణులను క్షమాపణ కోరాలి.. వారి చేత 'తథాస్తు' అని దీవింపబడి - దేవతోద్వాసనలు చెప్పి, బంగారపు కొమ్ములతో అలంకరింపబడిన - గోవును గురువు దానమివ్వాలి. అటు తర్వాత - సజ్జనులతో కూడిన వాడై భోజనాదులు పూర్తి చేసుకోవాలి.

**పందొమ్మిదవ (బహుళ చవితి) రోజు పారాయణము సమాప్తము**

# షుగర్ పేషెంట్స్ ముల్లంగి తింటే చాలు



ముల్లంగి.. ఇది ఏడాది పొడవునా దొరుకుతుంది కానీ, ఈ సీజన్ మార్కెట్లో ఎక్కువగా ఉంటాయి. దీంతో వెరైటీ వంటకాలు తయారు చేయవచ్చు. ముల్లంగి పచ్చడి, పరాటాలు, సలాడ్, ముఖ్యంగా సాంబార్ ముల్లంగి వేస్తే.. చాలా ఇష్టంగా తింటారు. కానీ, కొంతమంది ముల్లంగిని తినడానికి ఇష్టపడరు.ముల్లంగి ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే.. దీన్ని వదిలి పెట్టమని నిపుణులు చెబుతున్నారు. దీనిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి అనారోగ్యాలను దూరం చేస్తాయి. ముల్లంగి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ప్రముఖ పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. ముల్లంగిలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని చెప్పారు. ముల్లంగి తరచుగా తింటే.. మలబద్ధకం, క్యాన్సర్ వంటి అనేక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని అన్నారు.

**క్యాన్సర్‌కు చెక్..** ముల్లంగి క్రూసిఫెరస్ కూరగాయల ఫ్యామిలీకి చెందింది. ముల్లంగి తరచుగా తింటే.. క్యాన్సర్ నుంచి రక్షణ లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఒక అధ్యయనం ప్రకారం, క్రూసిఫెరస్ కూరగాయలు నీటిలో కలిపినప్పుడు ఐసోథియోసైనేట్‌లుగా విడిపోయే సమ్మేళనాలు ఉంటాయి. ఐసోథియోసైనేట్‌లు క్యాన్సర్ కణాలతో పోరాటం చేస్తాయి. కణితి పెరుగుదలను నిరోధిస్తాయి.

**డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది..** ముల్లంగిలో ఉండే.. శక్తివంతమైన యాంటీ-డయాబెటిక్ లక్షణాలు రోగనిరోధక ప్రతిస్పందనను ప్రేరేపిస్తాయి, గ్లూకోజ్‌ను పెంచుతాయి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. ఇందులో ఉండే అడిపోనెక్టిన్ హార్మోన్ బ్లడ్ షుగర్ స్థాయిని క్రమబద్ధీకరించడానికి పని చేస్తుంది. ముల్లంగిలో అడిపోనెక్టిన్‌ను మాడ్యులేట్ చేసే బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. గ్లూకోజ్ హోమియోస్టాసిస్‌ను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**జీర్ణక్రియకు మేలు చేస్తుంది..** ముల్లంగిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మన ఆహారంలో ముల్లంగిని చేర్చుకుంటే జీర్ణక్రియ మెరుగవుతుంది. ఫైబర్ మీ ప్రేగులను శుభ్రపరచడానికి సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారించడానికి పనిచేస్తుంది. ముల్లండి జీఐ ట్రాక్‌కు మేలు చేస్తుంది.

**హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది..** ముల్లంగిలో పొటాషియం అధికంగా ఉన్న కారణంగా రక్తనాళాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది. దింతో హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది. పొటాషియం రక్తప్రసరణను మెరుగుపరచి.. బీపీని కంట్రోల్‌లో ఉంచుతుంది. ముల్లంగిలో ఆంథోసైనిన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి హైపర్‌టెన్షన్‌ను తగ్గిస్తాయి.

**శ్వాసకోశ సమస్యలు దూరం అవుతాయి..** చలికాలంలో ముల్లంగి తినడం వల్ల జలుబు, శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్ల నుంచి ఉపశమనం పొందవచ్చు. ముడుచుకుపోయిన గాలి గొట్టాలను విప్పార్చే గుణం ముల్లంగికి ఉంటుంది. కాబట్టి బ్రాంకైటిస్, ఆస్తమా సమస్యలకు ముల్లంగి ఔషధంలా పని చేస్తుంది.

# ఉసిరికాయ రోజూ తింటే.. ఎన్ని లాభాలో ?



కార్తికమాసంలో ఉసిరి సందడి మొదలవుతుంది. ఉసిరిలో.. షడ్రసాలలోని ఉప్పు తప్పింటి మిగిలిన అన్ని రుచులూ ఉంటాయి. ఉసిరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అందరికీ తెలుసు. చాలా మంది ఉసిరిని రెగ్యులర్‌గా తీసుకుంటూ ఉంటారు. ఉసిరి జ్యూస్ తాగినా , ఎండబెట్టి వరుగులు చేసినా, మురబ్బా చేసినా, రోటి పచ్చడి చేసినా, నిల్వ ఉండే ఊరగాయ చేసినా దీనిలోని పోషక విలువలు పదిలంగానే ఉంటాయి. ఉసిరిని సింపుల్‌గా సూపర్ ఫుడ్ అని పిలవచ్చు. ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం చాలా ఎక్కువ. దీనిలో విటమిన్ సీ,రీ కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, కెరోటిన్, బీ-కాంప్లెక్స్‌తోపాటు ఇతర విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. దీనిలో ఔషధ గుణాలూ పుష్కలంగా ఉంటాయని నిపుణుల చెబుతున్నారు.

**డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది..**

షుగర్ వ్యాధిని అదుపులో ఉంచేందుకు ఉసిరి దివ్య ఔషధంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే క్రోమియం షుగర్‌ను అదుపులో ఉంచేందుకు తోడ్పడుతుంది. గుండె కవాటాలు మూసుకుపోకుండా క్రోమియం నివారిస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

**ఇమ్యూనిటీ పెరుగుతుంది..**

ఉసిరిలో విటమిన్ సీ అధికంగా ఉంటుంది. ఉసిరి రోజు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది. అలానే ఉసిరిలో యాంటీ ఇన్ఫ్లమెంటరీ గుణాలు, యాంటీ గ్లైసమిక్ గుణాలు కూడా ఉన్నాయి. దీనిలో ఫైబర్, మినరల్స్, ప్రొటీన్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి.

**ఉసిరిని ఎలా తీసుకోవాలి..?**

ఉసిరిని ఏ విధంగా అయినా తీసుకోవచ్చు. కొంతమంది ఉసిరి కాయను పచ్చిగా తింటారు, మరికొందరు ఉసిరి ని ఎండబెట్టి పొడి చేసుకుని తీసుకుంటారు. పచ్చడిని కూడా చేసుకుని తీసుకోవచ్చు ఇలా ఎవరికి నచ్చిన విధంగా వాళ్ళు ఉసిరిని తీసుకోవచ్చు. ఉసిరిని మిగతా కూరగాయలతో పాటు కలిపి జ్యూస్‌గా చేసుకుని కూడా తీసుకోవచ్చు.

**జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..**

ఉసిరి జ్యూస్ తయారు చేయడానికి.. రెండు కాయలు తీసుకుని ముక్కలు కట్ చేసుకోండి. ఈ ముక్కలు మిక్సీ జార్‌లో వేసి నీళ్లు పోసి బ్లెండ్ చేసుకోండి. జ్యూస్ రెడీ అయిన తర్వా దానిలో కొంచె బ్లాక్ సాల్ట్, తేనె వేసుకుని తాగండి. ఈ జ్యూస్‌ను ఎప్పటికప్పుడు రెడీ చేసుకుని తాగితేనే మంచిది.

# కొవ్వు ఎక్కువ కరగాలంటే ఎక్కువగా తినాల్సిందే



రోజులో అల్పాహారం అత్యంత ముఖ్యమైన భోజనం. అల్పాహారం మహారాజులా చేయాలి, మధ్యాహ్నా భోజనం రాకుమారుడిలా చేయాలి, రాత్రి భోజనం బిచ్చగాడిలా చేయాలన్నది చాలా పాపులర్ మాట. రాత్రి పడుకుంటే దాదాపు 12 గంటల తర్వాతే ఉదయం అల్పాహారం చేస్తారు. రాత్రంతా ఉన్న ఫాస్టింగ్ ను బ్రేక్ చేసి తింటాం కాబట్టి అల్పాహారాన్ని బ్రేక్ ఫాస్ట్ అంటారు. పొద్దున కడుపు నిండుగా తినాలి. పగటి పూట తక్కువ మొత్తంలో, రాత్రి సమయంలో చాలా చాలా తక్కువగా ఆహారాన్ని భుజించాలని న్యూట్రిషనలిస్టులు చెబుతున్నారు.

బ్రేక్ ఫాస్ట్ ను ఎక్కువగా తినాలి. అలాగే అల్పాహారంలో శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలు, పిండి పదార్థాలు ఉండేలా చూసుకోవాలి. ఎండోక్రైన్ సొసైటీ నుండి వచ్చిన కొత్త పరిశోధన, అల్పాహారం మన మొత్తం ఆరోగ్యంలో గతంలో అనుకున్నదానికంటే పెద్ద పాత్ర పోషిస్తుందని తేల్చింది.

ది జర్నల్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రినాలజీ & మెటబాలిజంలో ప్రచురించిన అధ్యయనం ప్రకారం, పెద్ద మొత్తంలో అల్పాహారం తినే వ్యక్తులు, పగటి పూట ఎక్కువగా తినే వారితో పోలిస్తే రెండు రెట్లు ఎక్కువ కేలరీలు బర్న్ చేస్తారని తేల్చింది.

అల్పాహారం తర్వాత జీవక్రియ చురుకుగా మారుతుంది: ఉదయం పెద్ద మొత్తంలో అధిక కేలరీలు కలిగిన ఆహారం తినడం వల్ల రోజంతా ఆకలి బాధలు మరియు తీపి కోరికలు తగ్గుతాయి. ఎక్కువ పోషకాలు, కేలరీలు ఉన్న అల్పాహారంతో పోలిస్తే, తక్కువ కేలరీల అల్పాహారం వల్ల రోజంతా ఆకలిగా అనిపిస్తుంది. చిరుతిండి తినాలని కోరికగా ఉంటుంది.

అల్పాహారం దాటవేయడం జీవక్రియను మందగిస్తుంది: అల్పాహారం తీసుకోవడం మానేయడం అనేది బరువు తగ్గాలనే ఆశతో చాలా మంది ప్రయత్నించే సాధారణ డైటింగ్ అభ్యాసం. రాత్రంతా ఏమీ తినకుండా, ఉదయం కూడా ఏమీ తినకపోతే చాలా ఆకలిగా ఉంటుంది. దీని వల్ల పగటి వేళ ఎక్కువ మొత్తంలో తినాలన్న కోరిక కలుగుతుంది. ఇది అదుపు చేయలేక ఎక్కువ మొత్తంలో తినడం వల్ల బరువు తగ్గాలన్న లక్ష్యం నెరవేరదు.

శక్తి కోసం అల్పాహారం తినాలి బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే, ఉదయమే పెద్ద మొత్తంలో అల్పాహారం చేయాలి. అలాగే శరీరానికి అవసరమయ్యే పోషకాలు అందులో ఉండేలా చూసుకోవాలి. రాత్రిపూట మన జీవక్రియ రేటు మందగిస్తుంది. ఆహారాన్ని జీర్ణం చేయడానికి, ఇంధనం కోసం దానిని కాల్చడానికి శరీరానికి ఎక్కువ పని చేస్తుంది. అదనంగా, పండు, గుడ్లు, వోట్మీల్ మరియు పెరుగు వంటి బాగా సమతుల్య అల్పాహారం కోసం లక్ష్యంగా పెట్టుకోండి. పేస్ట్రీలు మరియు చక్కెర తృణధాన్యాలు వంటి అతిగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలను నివారించండి. అవి త్వరగా శోషించబడతాయి మరియు రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి కారణమవుతాయి, మోర్గన్ జతచేస్తుంది. "నేను నమ్ముతున్న ఒక సామెత ఏమిటంటే, మీరు అల్పాహారం కోసం రాణిలా, మధ్యాహ్నా భోజనం కోసం యువరాణిలా మరియు రాత్రి భోజనంలో పేదవాడిలా తినాలి" అని మోర్టన్ చెప్పాడు.

# మైగ్రేన్‌తో బాధపడుతున్నారా.. ఈ యోగాసనాలతో ఉపశమనం లభిస్తుంది



మైగ్రేన్ తలనొప్పి.. దీని బాధితులకు ఈ పేరు వింటేనే గుండెల్లో దడ మొదలు అవుతుంది. ఈ మైగ్రేన్ తలనొప్పి లక్షణం కాదు. అలాగే మైగ్రేన్ తీవ్రత వ్యక్తికి వ్యక్తికి మధ్య తేడాగా ఉంటుంది. అర్థం చేసుకోవడం కష్టం. దీని వల్ల మీ రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలుగుతుంది. తీవ్రమైన తలనొప్పి ఉంటే, మీరు వైద్య సహాయం తీసుకోవాలి. చాలా వరకు తలనొప్పులు తేలికపాటివి. వంద కారణాలలో పది తీవ్రమైనవి, మిగిలిన 90 పరిమితమైనవి. క్రియాశీల జోక్యం అవసరం లేదు.

మైగ్రేన్ ఉన్న వారు మందులు వాడుతుంటారు. అయితే యోగాసనాలు వేయడం ద్వారా మైగ్రేన్ తలనొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు. ఇక్కడ ఉన్న యోగాసనాలు రోజూ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

**మైగ్రేన్ అంటే ఏమిటి?**

వికారం, వాంతులు, సెన్సిటివిటీతో ఒక రోజు లేదా అంతకంటే ఎక్కువ రోజులు ఉండే తీవ్రమైన తలనొప్పిని మైగ్రేన్ అంటారు. మైగ్రేన్ తలనొప్పి తలపై వస్తుంది. పంటి నొప్పి, మెడ నొప్పి, సైనస్ తలనొప్పి లేదా ఇతర వ్యాధులతో బాధపడే ఎవరైనా తలనొప్పితో బాధపడవచ్చు.

ఒక వ్యక్తికి ఎప్పుడు తలనొప్పి వస్తుందో అంచనా వేయగల సామర్థ్యాన్ని ఆరా అంటారు. ఇది చాలా సాధారణ లక్షణం అయినందున, ఇది ఎలా ప్రారంభమైంది, ఎలా పురోగమించింది మరియు ఎన్ని మందులు ఇవ్వబడ్డాయి అనేదానిపై పూర్తి అవగాహన అవసరం. తలనొప్పి యొక్క స్వభావం, తీవ్రతను నిర్ణయించడానికి ఇవి కొన్ని చారిత్రక పరిగణనలు.

**ఎలా ప్రారంభించాలి:** యోగా మైగ్రేన్‌కు సహజ ఉపశమనాన్ని అందిస్తుందని నిపుణుల అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. యోగా అనేది శతాబ్దాల నాటి టెక్నిక్. ఇది వివిధ భంగిమలు, శ్వాస పద్ధతుల ద్వారా సంపూర్ణ జీవనాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సాధారణ యోగా భంగిమలను ప్రతిరోజూ కొన్ని నిమిషాల సాధన చేయడం వల్ల తదుపరి మైగ్రేన్ అటాక్‌కు మిమ్మల్ని బాగా సిద్ధం చేస్తుంది. మైగ్రేన్‌కు సమర్థవంతమైన నివారణలను అందించే కొన్ని సాధారణ యోగా పద్ధతులు క్రింది విధంగా ఉన్నాయి.

**హస్తపాదాసన:** మీ పాదాలను ఒకదానితో ఒకటి మరియు మీ చేతులను మీ శరీరంతో పాటుగా ఉంచండి. రెండు పాదాలపై మీ బరువును సమం చేయండి. ఊపిరి పీల్చుకోండి మరియు మీ చేతులను పైకి లేపండి. శ్వాస వదులుతూ మీ పాదాల వైపు ముందుకు మరియు క్రిందికి వంగండి. లోతుగా ఊపిరి పీల్చుకుంటూ 20-30 సెకన్ల పాటు భంగిమలో ఉండండి. మీ చేతులను నేలపై, మీ పాదాల పక్కన లేదా మీ కాళ్ళపై ఉంచడం ద్వారా నేరుగా వెన్నెముక మరియు కాళ్ళను తాకి భంగిమలో ఉంచొచ్చు. శ్వాస వదులుతున్నప్పుడు, ఛాతీని మోకాళ్ల వైపుకు తరలించి, తుంటిని మరియు తోక ఎముకను పైకి లేపండి. మడమలను క్రిందికి నొక్కండి మరియు విశ్రాంతి తీసుకోండి మరియు తలను పాదాల వైపుకు తరలించండి. లోతుగా శ్వాస తీసుకోవడం కొనసాగించండి. పీల్చేటప్పుడు, మీ చేతులను ముందుకు మరియు పైకి చాచి, నిలబడి ఉన్న స్థితికి నెమ్మదిగా పైకి లేపండి. ఊపిరి పీల్చుకుంటూ, చేతులను వైపులా పెంచండి.

**సేతు బంధాసన :** మీ వెనుక పడుకోండి. మీ మోకాళ్లను మడిచి, మీ పాదాలను మీ కటి నుండి 10-12 అంగుళాల దూరంలో, మీ మోకాళ్ళు మరియు చీలమండలను సరళ రేఖలో ఉండేలా ఫ్లోర్ హిప్‌పై ఉంచండి. మీ చేతులను మీ శరీరంతో పాటు, అరచేతులను క్రిందికి ఉంచండి. గాలి పీలుస్తూ నెమ్మదిగా వీపు, మధ్య వెనుక, పైభాగాన్ని నేల నుండి పైకి ఎత్తండి. మెల్లిగా భుజాలను చుట్టాలి. మీ గడ్డం తగ్గించకుండా మీ ఛాతీని మీ గడ్డానికి తాకాలి. మీ భుజాలు, చేతులు, పాదాలతో మీ బరువుకు మద్దతు ఇవ్వండి. ఈ స్థితిలో, మీ దిగువన స్థిరంగా ఉన్నట్లు భావించండి. రెండు తొడలు ఒకదానికొకటి మరియు నేలకి సమాంతరంగా ఉంటాయి. భంగిమను శాంతంగా విడుదల చేయడానికి ముందు ఒకటి లేదా రెండు నిమిషాలు పట్టుకోండి.

**శిశుఆసన :** మొదట, కూర్చున్న స్థానంతో ప్రారంభించండి. మీ తుంటిని మీ మడమల మీద ఉంచేటప్పుడు ముందుకు వంగి, మీ నుదిటిని నేలకి తగ్గించండి. మీ చేతులను మీ శరీరంతో పాటు, అరచేతులు పైకి ఎదురుగా మరియు నేలపై చేతులు ఉంచండి. మీ ఛాతీని మీ తొడల వైపుకు నొక్కండి. ఈ స్థానాన్ని పట్టుకోండి. మీ మడమల మీద కూర్చోవడానికి నెమ్మదిగా పైకి రండి.

**మార్జారియాసనా :** మోకాలు, అరచేతిలో మీ సంతులనాన్ని మెయిన్ టైన్ చేయాలి. మీ చేతులు నేరుగా మీ భుజాల క్రింద మరియు నేలపై ఫ్లాట్‌గా ఉంచి, మీ చేతులు మరియు నేల మధ్య లంబ సంబంధాన్ని మెయింటైన్ చేయాలి. మీ మోకాలు తుంటి-వెడల్పు వేరుగా మరియు నేరుగా ఉండాలి. మీరు పీల్చేటప్పుడు మీ గడ్డాన్ని పైకి లేపండి. మీ తలను వెనుకకు వంచి, మీ నాభిని క్రిందికి నెట్టండి మరియు మీ తోక ఎముకను పైకి లేపండి. ఈ స్థితిని పట్టుకుని లోతైన శ్వాస తీసుకోండి. మీ గడ్డం మీ ఛాతీకి వంచి, మీరు ఊపిరి పీల్చుకున్నప్పుడు మీ వీపును పైకి వంచండి. లి ఈ భంగిమను మరియు లోతైన శ్వాస తీసుకోవాలి.

**మైగ్రేన్ అటాక్ చేసిన సమయంలో ఇలా చేయాలి..**

మీకు మైగ్రేన్ రాగానే చేసిన పని నుండి విరామం తీసుకోవాలి. లైట్లు ఆఫ్ చేయండి: మైగ్రేన్లు కాంతి మరియు ధ్వనితో మరింత తీవ్రం అవుతుంది. ప్రశాంతమైన, చీకటి ప్రదేశంలో విశ్రాంతి తీసుకోవాలి. టెంపరేచర్ థెరపీ: మీ తల లేదా మెడను వేడి లేదా చల్లని కంప్రెస్‌లతో కుదించండి. ఐస్ ప్యాక్‌లు స్పర్శరహిత ప్రభావాన్ని అందిస్తాయి. ఇది నొప్పి అవగాహనను తగ్గిస్తుంది. వేడి ప్యాక్‌లు, హీటింగ్ ప్యాడ్‌లను ఉపయోగించి బిగువు కండరాలు ఉపశమనం పొందవచ్చు. వెచ్చని జల్లులు లేదా స్నానాలు కూడా అదే ప్రభావాన్ని కలిగి ఉండవచ్చు. కెఫిన్ కలిగిన పానీయాన్ని తీసుకోండి: కెఫిన్, చిన్న మోతాదులో, ప్రారంభ దశల్లో మైగ్రేన్ తలనొప్పిని తగ్గిస్తుంది. అలాగే, మీరు చాలా తరచుగా కెఫీన్‌ను ఎక్కువగా ఉపయోగిస్తే కెఫిన్ తాగకపోతే తలనొప్పి రావొచ్చు. రోజులో చాలా ఆలస్యంగా తీసుకునే కెఫిన్ మీ నిద్రకు భంగం కలిగించవచ్చు. ఇది మైగ్రేన్‌లను మరింత తీవ్రతరం చేస్తుంది. బాగా విశ్రాంతి తీసుకోండి: మైగ్రేన్‌లు మిమ్మల్ని రాత్రిపూట మెలకువగా ఉంచవచ్చు లేదా నిద్రపోకుండా నిరోధించవచ్చు. అదేవిధంగా, చెడు రాత్రి నిద్ర మైగ్రేన్‌కు దారితీయవచ్చు.

# పాలలో ఆ పౌడర్ కలిపి తాగితే..21 రోజుల్లో ఆ సమస్యలకు చెక్



అనునిత్యం ఎదురయ్యే వివిధ రకాల అనారోగ్య సమస్యలకు పరిష్కారం కోసం వైద్యుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ప్రతి వంటింట్లో తప్పకుండా లభించే వస్తువులతో చెక్ చెప్పవచ్చు. అలాంటివాటిలో ముఖ్యమైనవి మెంతులు.

మెంతుల్ని ఏ రూపంలో తీసుకున్నా ఆరోగ్యపరంగా చాలా ప్రయోజనాలున్నాయి. అదే రాత్రి వేళ మెంతి గింజల్ని పాలలో ఉడకబెట్టి లేదా మెంతి పౌడర్ పాలలో కలిపి తాగితే కలిగే ప్రయోజనాలు చాలా ఎక్కువ. మెంతుల్ని సహజంగా వంటల్లో మసాలా దినుసుల్లా వినియోగిస్తారు. ఇంకొంతమంది ఉదయం వేళ పరగడుపున మెంతి నీరు తాగుతుంటారు. మెంతులతో ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. అందుకే మెంతుల్ని ఏ రూపంలో తీసుకున్నా ఫరవాలేదు. పాలలో మెంతి పౌడర్ కలుపుకుని తాగితే కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

పాలలో మెంతి పౌడర్ కలిపి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు

**సుఖమైన నిద్ర:** ఒకవేళ నిద్రలేమి సమస్య ఉంటే..మీరు రాత్రి వేళ పాలలో మెంతి పౌడర్ కలుపుకుని తాగితే అద్భుత ప్రయోజనాలుంటాయి. మంచి సుఖమైన నిద్ర పడుతుంది.

**శరీరానికి పటిష్టత:** మెంతుల్లో పోషక పదార్ధాలు పుష్కలంగా ఉంటాయి. పాలలో విటమిన్స్, పలు పోషకాలుంటాయి. ఫలితంగా మీ ఎముకలు, జాయింట్స్, చిగుళ్ల పటిష్టంగా మారుతాయి. ప్రతిరోజూ పాలలో మెంతి పౌడర్ కలుపుకుని తాగడం వల్ల శరీరం అంతర్గతంగా పటిష్టమౌతుంది.

**ఇమ్యూనిటీని పెంచుతుంది:** శరీరం ఇమ్యూనిటీని పెంచేందుకు పాలు, మెంతులు చాలా బాగా ఉపయోగపడతాయి. అంతేకాకుండా..జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యల్నించి ఉపశమనం కల్గిస్తుంది. అందుకే చలికాలంలో మెంతి పౌడర్‌ను పాలలో కలిపి తాగడం వల్ల చాలా లాభాలున్నాయి.

**గుండెకు ఆరోగ్యం:** మెంతి పౌడర్‌ను పాలలో కలిపి తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఎందుకంటే మెంతులు కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను గణనీయంగా తగ్గిస్తాయి. బ్లడ్ ప్రెషర్ నియంత్రిస్తాయి. మెంతి పౌడర్ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహం చాలా త్వరగా నియంత్రణలో ఉంటుంది. మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలకు మెంతుల్ని మించిన ఔషధం లేదంటారు.

# ఆవ నూనెతో అద్భుత ప్రయోజనాలు



దక్షిణ భారతదేశంలో నెయ్యి, కొబ్బరి నూనె ఎలాగో.. ఉత్తర భారతదేశంలో ఆవనూనె బాగా ప్రాచుర్యం పొందింది. దీన్ని ఆహారంలో చేర్చుకోవడం వల్ల హృదయ సంబంధ ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. మస్టర్డ్ ఆయిల్‌లో మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఈ రెండూ కూడా చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అదే విధంగా, ఆవాల నూనెలో ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. దీన్ని ఉపయోగించి వంట చేయడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా చర్మ సమస్యలు, దానికి సంబంధించిన వ్యాధులు రాకుండా ఉంటాయి. ఆవనూనెతో వండటం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి.

ఆవనూనెలో మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ (MUFA మరియు PUFA) ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. మస్టర్డ్ ఆయిల్‌లో క్యాన్సర్‌ను నిరోధించే గుణాలు కూడా ఉన్నాయి. ఆవనూనెలో వండిన ఆహారాలు దాని రుచిని పెంచుతాయని వివిధ పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. మస్టర్డ్ ఆయిల్ శరీర శ్రేయస్సు కోసం శక్తివంతమైన ఉద్దీపనగా పనిచేస్తుంది. ఆవనూనెతో వండిన ఆహారాన్ని తినడం వల్ల కాలేయం జీర్ణ రసాలు, పిత్తం ప్రేరేపిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆకలిని ప్రేరేపిస్తుంది. మామూలుగా ఉన్నప్పుడు వేరే రంగులో కనిపించే మస్టర్డ్ ఆయిల్ వేడిచేసినప్పుడు బంగారు రంగులోకి మారుతుంది. దాని ద్వారా మనం దాని రుచిని అనుభవించవచ్చు.

ఆవాల నూనెలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యానికి మంచిది. చర్మం చిట్లడం, చర్మం పొడిబారడం వంటి సమస్యలను నివారిస్తుంది. శరీరానికి ఆవాల నూనె రాసుకుంటే రక్త ప్రసరణ పెరుగుతుంది. ఆవనూనెలోని సెలీనియం మంట, నొప్పిని తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ నొప్పిని తగ్గిస్తుంది. ఆవాల నూనె కూడా దగ్గు జలుబు నుండి ఉపశమనం కలిగిస్తుంది.

## యోగి వేమన పద్యంతోనే వైసీపీ సర్కార్‌కు పవన్ కౌంటర్

**అమరావతి:** కడపలో యోగి వేమన యూనివర్సిటీలోని విగ్రహ తొలగింపుపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. యోగి వేమన పద్యంతోనే ఆయన వైసీపీ ప్రభుత్వానికి కౌంటర్ ఇచ్చారు. విద్యలేనివాడు విద్వాంసుల దగ్గర ఉన్నంత మాత్రాన వాడు ఎప్పటికీ విద్వాంసుడు కాలేడంటూ యోగి వేమన చెప్పిన పద్యంతో ట్విటర్ వేదికగా ప్రభుత్వానికి ఝలక్ ఇచ్చారు.

**తాత్పర్యం:** విద్యలేనివాడు విద్వాంసుల దగ్గర ఉన్నంత మాత్రాన వాడు ఎప్పటికీ విద్వాంసుడు కాలేడు. సరోవరంలోని రాజహంసల సమూహంలో కొంగ ఉన్నంత మాత్రాన అది రాజహంస అవదు కదా అని అర్థం" అని పవన్ ట్వీట్ చేశారు.

జీవిత తత్వాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా చెప్పిన మహా కవి యోగి వేమన. అందుకే ఆయనను ప్రజా కవి అంటారు. ఆయన పేరుతో కడపలో యోగి వేమన యూనివర్శిటీని 2006లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నెలకొల్పారు. అంతే కాదు.. వేమన గొప్పతనాన్ని చాటేలా యూనివర్శిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీనిని తొలగించి.. వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని అక్కడి అధికారులు ఏర్పాటు చేశారు. దీనిపై ఏపీలో ఆగ్రహ జ్వాలలు మిన్నంటుతున్నాయి.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-22-23-WC-24, తేది. 07.11.2022

పని పేరు: విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద RMS బిల్డింగ్ యొక్క రీవైరింగ్.

టెండరు విలువ: ₹18,54,265/-, బయానా:₹37,100/-, పూర్తి చేయు కాలం: 90 రోజులు.

టెండరు ముగింపు తేది & సమయం: 06.12.2022న 1330 గంటలకు, టెండరు తెరచు తేది & సమయం: 06.12.2022న 1600 గంటలకు

పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

ఏదైన సవరణ జారీ చేయబడినదాని కోసం వెబ్‌సైట్ గమనించవలసినదిగా టెండరుదారులకు సూచన.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G), వాల్తేరు

PR-676/N/22-23


## జిల్లా బ్రాహ్మణ గౌరవ న్యాయ సలహాదారుని సన్మానించిన ఐక్యవేదిక సభ్యులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా బ్రాహ్మణ ఐక్యవేదిక గౌరవ న్యాయ సలహాదారులు నండూరి రమేష్‌ని స్పెషల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ ఆఫ్ సి.బి. సి.ఐ.డి.గా ప్రభుత్వం నియమించిన సందర్భంగా బ్రాహ్మణ ఐక్యవెదిక సభ్యులు ఆయన కార్యాలయంలో కలిసి సన్మానించడం జరిగింది.ఈ సందర్బం గా రాష్ట్ర బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ఉపాధ్యక్షులు ఇనుగంటి రాకేష్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని బ్రాహ్మణుల హక్కుల పరిరక్షణ మరియు న్యాయ సంబంధిత విషయాలలో అందరికీ అందుబాటులో ఉండగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ద్వారకా వాసు,తాతా రామారావు, చెంచల రవీంద్ర,మర్ల రవికుమార్ , నందగిరి శ్రీనివాస్, చళ్ళాపిల్ల విశ్వేశ్వర శాస్త్ర, ఎల్ఐసీ సత్యనారాయణ, నరసింహాచారి,సన్యా సిరాజు, పప్పు సంతోష్ గురునాథ శర్మ,, తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేసారు.

## భారతదేశంలో ఇండియా 2.0 గ్లోబల్ సమ్మేళనాన్ని నిర్వహించిన స్కోడా ఆటో ఇండియా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇండియాను గ్రోత్ గుర్తించిన తర్వాత అమ్మకాల్లో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న స్కోడా ఆటో ఇండియా ఈ సందర్భంగా సాధించిన విజయాలకు గుర్తుగా ఉత్తర భారతదేశంలో ఇండియా 2.0 గ్లోబల్ సమ్మేళనాన్ని నిర్వహించారు.

ప్రపంచవ్యాప్తంగా స్కోడా ఆటోకు మూడో అతిపెద్ద మార్కెట్ భారతదేశం ఆవిర్భవించింది.

మేడ్-ఇన్-ఇండియా, మేడ్- ఫర్ ఇండియా కాన్సెప్ట్తో రూపొందిన MQB-A0-IN ప్లాట్ఫారమ్ కార్లకు గల్ఫ్ దేశాల్లో మంచి డిమాండ్ ఉంది.

ప్రయాణం, ప్రయాణంలో పెద్దలు మరియు చిన్నారుల భద్రత వంటి విషయాల్లో భారతదేశంలో అత్యుత్తమ కార్ GNCAP 5-స్టార్ క్రాష్ రేటింగ్ తో స్కోడా కుషాక్ ఉందని ఈ సమ్మేళనం ప్రకటించింది.

ఎప్పటికప్పుడు కొత్త ఉత్పత్తులను లాంచ్ చేయడం, నిరంతర విక్రయాల వృద్ధి మరియు వేగవంతమైన నెట్వర్క్ విస్తరణతో స్కోడా ఆటో ఇండియా దూసుకుపోతోంది. అన్నింటికి మించి భారతదేశాన్ని తమ యొక్క అభివృద్ధి సెంటర్ స్కోడా అటో గుర్తించింది. అందుకే ఇక్కడ ఎక్కువ ఉత్పత్తులను లాంచ్ చేస్తోంది. వినియోగదారులకు త్వరితగతిన సేవలు అందిస్తోంది. మరోవైపు స్కోడా ఆటో ఇండియా 2022 చివరి త్రైమాసికాన్ని ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్.. అద్భుతమైన హిమాలయాల సానువుల వద్ద నిర్వహించింది. భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆటోమోటివ్ నిపుణులతో నిర్వహించిన ఈ అతిపెద్ద సమావేశంలో భారతదేశంలోని తయారు చేసిన ఉత్పత్తుల విజయాలను పీక్-టు-పీక్ డ్రైవ్ప్రదర్శించారు. స్కోడా ఆటో ఇండియా ఇటీవల నిర్వహించిన GNCAP క్రాష్ పరీక్షలలో కుషాక్ పూర్తి 5-స్టార్ క్రాష్ సేఫ్టీ రేటింగ్లను కూడా సాధించినట్లు ఈ సమావేశం ప్రకటించింది.

## ఉత్తుత్తి బ్యాంకు!

**చెన్నై:** ఇన్నాళ్లూ బ్యాంకు రుణాలు ఎగ్గొట్టేవాళ్లనూ చూశాం.. బ్యాంకుల్ని కొల్లగొట్టేవాళ్లను చూశాం.. కానీ, ఏకంగా ఓ నకిలీ బ్యాంకునే ఏర్పాటు చేసి జనాన్ని బురిడీ కొట్టించిన కేటుగాడిని ఎప్పుడైనా చూశారా? ఇప్పుడు ఆ లోటు కూడా తీరిపోయింది. తమిళనాట 8 బ్రాంచీల ద్వారా డిపాజిట్లు, ఉద్యోగాల రూపేణా కోట్లు కొల్లగొట్టేశాడో ఘరానా మోసగాడు. విదేశాల్లో ఎంబీఏ చదివి, ఆ తర్వాత అక్కడే ఓ బ్యాంకులో పనిచేసి ఆ అనుభవంతో వచ్చి ఇక్కడ ఏకంగా ఉత్తుత్తి బ్యాంకు ఏర్పాటు చేసి జనాన్ని ముంచేశాడు. చివరికి గుట్టురట్టయి పోలీసులకు చిక్కాడు. ఈ వ్యవహారంపై చెన్నై కేంద్ర నేరవిభాగం-బ్యాంక్ మోసం విజిలెన్స్ విభాగం పోలీసులు విచారణ చేపట్టారు. నకిలీ బ్యాంకు ద్వారా రైతులు, నిరుద్యోగులకు రుణాలు ఇస్తామంటూ ఈ ముఠా మోసం చేస్తున్నట్లు ఆర్‌బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చెన్నై పోలీసు కమిషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించారు. చెన్నై అంబత్తూర్ లేడాన్ వీధిలో రూరల్ అండ్ అగ్రికల్చరల్ ఫార్మర్స్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (ఆర్ఏఎఫసీ బ్యాంక్) ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు మంగళవారం అక్కడికెళ్లి విచారించగా, స్థానిక తిరుముల్లైవాయల్‌కు చెందిన చంద్రబోస్ రిజర్వ్ బ్యాంక్ నుంచి అనుమతి పొందినట్లుగా నకిలీ పత్రాలు సృష్టించి ఆ బ్యాంకు నడుపుతున్నట్లు వెల్లడైంది.

అలాగే మదురై, ఈరోడ్, దిండుగల్, విరుదాచలం, కళ్లకుర్చి, నామక్కల్ తదితర ప్రాంతాల్లో మరో 7 శాఖలు కూడా ఉన్నట్లు తేలింది. ఇందులో సుమారు 200 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, ఒక్కొక్కరి నుంచి రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ డబ్బులు తీసుకుని వివిధ రకాల ఉద్యోగాల్లో నియమించినట్లు తేలింది. ఈ బ్యాంకు శాఖల్లో 6.5 శాతం వడ్డీతో వ్యవసాయ రుణాలు ఇస్తామంటూ అందుకు ప్రతిగా వేలాదిమంది నుంచి భారీగా డబ్బు వసూలు చేశారు. అలాగే, ప్రజల నుంచి సేకరించిన డిపాజిట్లు, పొదుపు ఖాతాలకు అధిక వడ్డీ ఇస్తామని నమ్మబలకడంతో బ్యాంకులో కష్టమర్లు భారీగా డబ్బు దాచుకున్నట్లు తెలిసింది. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.

అతని వద్ద నుంచి నకిలీ పాస్‌పోర్ట్, నకిలీ ప్రింటింగ్ మెషీన్, నకిలీ ప్రభుత్వ స్టాంపులు, బెంజ్ కారు, రూ.57 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

లండన్ బ్యాంకులో పనిచేసిన అనుభవంతో లండన్‌లో ఎంబీఏ పూర్తిచేసి, అక్కడి బ్యాంకులో పని చేసిన చంద్రబోస్, ఆ అనుభవంతో తమిళనాట నకిలీ బ్యాంకును ప్రారంభించాడు. అందుకు అవసరమైన మెషీన్లను సైతం విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నాడు. ఒక్క అంబత్తూరు శాఖలోనే ప్రజల నుంచి రూ.3 కోట్ల వరకు డబ్బులు సేకరించి, మోసగించినట్లు పోలీసులు తేల్చారు. మిగిలిన శాఖల్లో ఏ మేరకు డబ్బు సేకరించారన్నదానిపై పోలీసులు లోతుగా విచారిస్తున్నారు. ఈ బ్యాంకు శాఖల ఏర్పాటులో చంద్రబోసకు సహకరించిన మరికొంతమంది కోసం కూడా పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. మరోవైపు ఇందులో ఉద్యోగాలు పొందేందుకు లక్షలు గుమ్మరించిన ఉద్యోగులు, ఈ బ్యాంకులో డబ్బు దాచుకున్న బాధితులు లబోదిబోమంటున్నారు.

## తిరుమల శ్రీవారి లడ్డూ బరువుపై అపోహలు వద్దు: తితిదే



**తిరుమల:** భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై సోషల్ మీడియాలో వస్తున్న అపోహలు నమ్మవద్దని తితిదే ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. ఆలయ నిబంధనల ప్రకారం శ్రీవారి లడ్డూ ప్రసాదం 160 గ్రాముల నుంచి 180 గ్రాములు బరువు ఉంటుంది. కానీ, ఓ భక్తుడు కొనుగోలు చేసిన లడ్డూలు తూకం వేయగా.. 90 నుంచి 110 గ్రాముల బరువు మాత్రమే ఉన్నాయి. దీంతో భక్తుడు లడ్డూ కౌంటర్‌లోని సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తితిదే అధికారులు దీనిపై స్పందించి వివరణ ఇచ్చారు. వేయింగ్ మిషన్‌లో సాంకేతిక సమస్య కారణంగా, కాంట్రాక్టు సిబ్బంది అవగాహన లోపం వల్లే అలా జరిగిందని తెలిపారు. తితిదే లడ్డూ బరువు కచ్చితంగా 160గ్రాములు ఉంటుందని స్పష్టం చేశారు. కొన్ని వందల సంవత్సరాల నుంచి రాజీ లేకుండా లడ్డూ ప్రసాదాన్ని పోటు కార్మికులు తయారు చేస్తున్నారని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను భక్తులు నమ్మవద్దని తితిదే అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ప్రారంభమైన కోటి తులసి పత్రి కుంకుమార్చనలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ గౌరీ పంచాయతీ దేవాలయంలో కోటి తులసి పత్రి పూజ కోటి కుంకుమ పూజ గురువారం ఘనంగా ప్రారంభమైంది. అర్చక ఎగ్జామినర్ బంకుపల్లి సత్యనారాయణ, వెంపరాల చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ మండపంలో విఘ్నేశ్వర పూజ పుణ్యావాసులు మండపారాధన దీక్షాధారణ యాగశాల ప్రవేశం మండపారాధన అంకురారోహణ మొదలైన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు ..కార్యదర్శి ..బుద్ధ రమణాజీ . కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ .ఆళ్ల రామలక్ష్మి నర్సింగరావు ..పెంటకోట బాలకృష్ణ ..పెంటకోట ఉమామహేశ్వరరావు ..ఈ కార్యక్రమానికి ప్రధాన అర్చకులు అప్పులు గోపాలకృష్ణ శర్మ ఈ కోటి కుంకుమ పూజ తులసి పత్రి పూజ కార్యక్రమం పొందూరు సూర్యనారాయణ మూర్తి .. శేషు .తేజ సహకారం అందిస్తున్నారు

## ఆ ఇంట్లో.. 200 దయ్యాల మధ్య ఓ కుటుంబం సహజీవనం

**200 దయ్యాలు ఉన్న ఇంట్లో పొరపాటున అద్దెకు దిగిన కుటుంబం చెల్లించుకున్న మూల్యం**

**రామ్ గోపాల్ వర్మ డైరెక్షన్ లో వచ్చిన దెయ్యం సినిమా చూశారా?**

అందులో ఓ ఇంట్లో దయ్యాలుంటాయి, ఆ ఇంట్లో చేరిన వారిని క్రమంగా చంపేసి వారిని కుడా దయ్యాలుగా మార్చేస్తాయి. సినిమా మొత్తం చాలా భయానకంగా సాగుతుంది. అయితే సినిమాలోనే ఇలాంటివి చూసి భయపడే జనాలకు అలాంటివి నిజంగా ఎదురైతే ఎలా ఉంటుంది?? 200 దయ్యాలు ఉన్న ఇంట్లో పొరపాటున అద్దెకు దిగిన కుటుంబం చెల్లించుకున్న మూల్యం ఏంటి?? అసలు ఆ ఇల్లు ఎక్కడుంది?? దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే..

2011 సంవత్సరంలో లతోయా అనే మహిళ తన తల్లి రోసా కాంప్ బెల్, తన ముగ్గురు పిల్లలతో కలసి అమెరికాలోని గ్యారీ ప్రాంతంలో కరోలినా వీధిలో ఒక ఇంట్లో అద్దెకు దిగింది. అప్పటి వరకు ఆ ఇంటి గురించి ఆ కుటుంబానికే కాకుండా చుట్టుప్రక్కల వారికి కూడా ఏమీ తెలియదు. లతోయా ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడం వలన తక్కువ అద్దెకు ఇల్లు దొరికిందని అందులో చేరిపోయింది. అయితే ఆ ఇంట్లో ఊహించని సంఘటనలు ఒక్కటొక్కటిగా చోటుచేసుకోవడం మొదలయ్యాయి.

ఒకరోజు అనుకోకుండా ఆ ఇంట్లో లక్షల కొద్ది నల్లతేనెటీగలు వచ్చాయి. ఎక్కడైనా చుట్టుప్రక్కల చెట్టు నుండి తేనె పట్టును కదిలించడం వల్ల అలా వచ్చాయేమో అనుకుందామంటే శీతాకాలంలో ఆ తేనెటీగలు కనిపించనే కనిపించవు. అలాంటిది అవి అలా రావడంతో వారు అయోమయంలో పడిపోయారు. ఆ తరువాత ఆ ఇంటి అండర్ గ్రౌండ్ నుండి ఎవరో నడుస్తున్నట్టు అడుగుల చప్పుడు వినబడేది. రాత్రి సమయంలో అది ఎక్కువగా ఉండటం వల్ల అండర్ గ్రౌండ్ తలుపులు లాక్ చేసేసుకుంది లతోయా కుటుంబం. మరొక రోజు లతోయా తల్లి ఇంట్లో దట్టమైన పొగమంచులో మనిషి ఆకారాన్ని చూసింది. అక్కడున్నది ఎవరా అని వెళ్ళిచూసేసరికి అక్కడ ఏమీ కనిపించలేదు. కానీ అడుగుల గుర్తులు మాత్రం కనిపించాయి. అవి మాత్రమే కాకుండా ఆ ఇంట్లో లెక్కలేనన్ని విచిత్రమైన సంఘటనలు జరిగేవి.

ఒకరోజు లతోయా పిల్లలు పడుకునే గదిలో నుండి ఏడుపు వినిపిస్తూ ఉండటంతో తన తల్లితో కలసి పరిగెత్తుకువెళ్ళి తలుపులు తెరచి చూడగా 12 సంవత్సరాల లతోయా కూతురు స్పృహ కూడా లేకుండా గాలిలో వేలాడుతూ కనిపించింది. ఈ సంఘటన జరిగిన తరువాత వారిలో అప్పటిదాకా ఉన్న అనుమానాలు అన్నీ కలసి ఆ ఇంట్లో ఏదో దుష్టశక్తి ఉందనే నిర్ణయానికి వచ్చేలా చేశాయి. వారు వెంటనే చర్చి పాస్టర్ ను కలిశారు. పాస్టర్ వచ్చి ఆ ఇంటిని పరిశీలించి కంగుతిన్నాడు. మీరు వెంటనే ఈ ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోండి అని మొత్తుకుని చెప్పాడు. కానీ ఆర్థిక పరిస్థితి కారణంగా లతోయా ఆ ఇంటిని ఖాళీ చేయలేకపోయింది.

లతోయా పిల్లల వయసు వరుసగా 7,9,12 సంవత్సరాలు. ఆ ఇంట్లో ఉన్న దయ్యాలు ఆ పిల్లల శరీరంలోకి ప్రవేశించి వారిని చెప్పలేనంత హింస పెట్టసాగాయి. ఇదంతా చూసిన లతోయా మళ్ళీ చర్చి పాస్టర్ ను ఆశ్రయించగా ఆ ఇంట్లో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 200 దయ్యాలు ఉన్నాయనే భయంకర నిజాన్ని పాస్టర్ లతోయాకు, లతోయా తల్లికి చెప్పాడు. వివరాల్లోకి వెళితే..

2011 సంవత్సరంలో లతోయా అనే మహిళ తన తల్లి రోసా కాంప్ బెల్, తన ముగ్గురు పిల్లలతో కలసి అమెరికాలోని గ్యారీ ప్రాంతంలో కరోలినా వీధిలో ఒక ఇంట్లో అద్దెకు దిగింది. అప్పటి వరకు ఆ ఇంటి గురించి ఆ కుటుంబానికే కాకుండా చుట్టుప్రక్కల వారికి కూడా ఏమీ తెలియదు. లతోయా ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడం వలన తక్కువ అద్దెకు ఇల్లు దొరికిందని అందులో చేరిపోయింది. అయితే ఆ ఇంట్లో ఊహించని సంఘటనలు ఒక్కటొక్కటిగా చోటుచేసుకోవడం మొదలయ్యాయి.



## వయసును ఓడిద్దాం

వృద్ధాప్యాన్ని జయించాలని అనుకోనివారెవరు? ఆయుష్షును పెంచుకోవాలని కోరుకోనివారెవరు? వయసు మీద పడుతున్నా హాయిగా, ఆనందంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా గడపాలనే ఉంటుంది. నలుగురిలో అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలనే అనిపిస్తుంది. మరి ఇందుకోసం ఏం చేయాలి? పెద్దగా చేయాల్సిందేమీ లేదు. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకున్నా చాలు. మలి వయసులోనూ నవోత్సాహంతో తొణికిసలాడేలా చూసుకోవచ్చు.

**స్నేహితులతో సరదాగా:** మిత్రుల సమక్షంలో కలిగే ఉత్సాహమే వేరు. మన బాధలు, సంతోషాలను పంచుకోవటానికి స్నేహితులను మించినవారు లేరంటే అతిశయోక్తి కాదు. మనం ఎక్కడ నివసిస్తున్నాం? ఎక్కడ పనిచేస్తున్నాం? అనే వాటి కన్నా ఇతరులతో కలిసి గడిపే సమయమే ఆయుష్షు విషయంలో గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది.

**సృజనాత్మకంగా:** బొమ్మలు గీయటం వంటి సృజనాత్మక కళలు సంతోషాన్ని కలగజేస్తాయి. మరింత స్పష్టంగా ఆలోచించేలా, హాయిగా జీవించేలా చేస్తాయి. కాబట్టి ఏవైనా లలిత కళలను సాధన చేయటం మంచిది. వీటితో ఆత్మ విశ్వాసం ఇనుమడిస్తుంది. ఉత్సాహం తొణికిసలాడుతుంది. ఇలా ఇవి ఆయుష్షు పెరగటానికీ తోడ్పడతాయి.

**వ్యాయామం తప్పకుండా:** శరీరం ఆరోగ్యంగా ఉండటానికే కాదు, మనసు ఉల్లాసంగా ఉండటానికీ వ్యాయామం తోడ్పడుతుంది. ఇది వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. ఆలోచన సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. వయసుతో వచ్చే అధిక రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బుల నివారణకూ తోడ్పడుతుంది. మరీ పెద్ద పెద్ద వ్యాయామాలే చేయాలనేమీ లేదు. ఇంట్లో తోటపని చేసినా, ఇంటి చుట్టూ నడిచినా చాలు. వారానికి కనీసం రెండున్నర గంటల సేపు శరీరానికి శ్రమ కలిగేలా చూసుకుంటే మంచిది. పుషప్స్, బస్కీలు తీయటం వంటివైనా చేయొచ్చు.

**కొత్త విషయాలు నేర్చుకోవటం:** ఇది మెదడు క్షీణించకుండా కాపాడుతుంది. కాస్త శ్రమతో కూడిన కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటే ఇంకా మంచిది. ఉదాహరణకు- డ్యాన్స్ సాధన చేస్తే కండరాలకూ మేలు చేస్తుంది. అదే సమయంలో నలుగురితో కలిసి పనిచేయటమూ అలవడుతుంది. ఇలా మనసుకు, శరీరానికి రెండిందాలా ఉపయోగపడుతుంది.

**దంతాలు శుభ్రంగా:** రోజూ ఉదయం నిద్ర లేచాక, రాత్రి పడుకునే ముందు పళ్లు తోముకోవటం ఎంతైనా అవసరం. సన్నటి దారంతో దంతాల మధ్య కూడా శుభ్రం చేసుకోవాలి. దీంతో చిగుళ్లు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. లేకపోతే చిగుళ్లు కిందికి జారిపోవచ్చు. ఇది వయసు మీద పడిన భావన కలిగిస్తుంది. పళ్లను శుభ్రంగా ఉంచుకుంటే గుండెజబ్బు, పక్షవాతం, క్లోమ క్యాన్సర్ వంటి తీవ్ర సమస్యల ముప్పునూ తగ్గించుకోవచ్చు.

**పొగకు దూరం:** సిగరెట్లు, చుట్టల వంటివి కాలిస్తే రక్తనాళాల లోపలి మార్గం సన్నబడుతుంది. దీంతో చర్మం పైపొరకు రక్త సరఫరా తగ్గిపోయి ముడతలు పడతాయి. ఇవి వయసు మీద పడినట్టు కనిపించేలా చేస్తాయి. పొగ అలవాటుతో గుండె, ఊపిరితిత్తుల జబ్బులూ తలెత్తుతాయి. వీటితో ఉత్సాహమే కాదు.. అందం, ఆకర్షణా తగ్గుతాయి.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో విజయసాయి రెడ్డి దగ్గరి బంధువు అరెస్ట్



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ దూసుకెళుతోంది. ఇప్పటి వరకూ డిల్లీ లిక్కర్ స్కాంలో టీడీపీ నేతల ప్రమేయం ఉందంటూ దుమ్మెత్తి పోసిన వైసీపీ నేతలకు నేడు ఈడీ ఊహించని ఝలక్ ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ దూసుకెళుతోంది. ఇప్పటి వరకూ డిల్లీ లిక్కర్ స్కాంలో టీడీపీ నేతల ప్రమేయం ఉందంటూ దుమ్మెత్తి పోసిన వైసీపీ నేతలకు నేడు ఈడీ ఊహించని ఝలక్ ఇచ్చింది. నేడు ఈ కేసులో ఇద్దరు కీలక వ్యాపారులు అరెస్ట్ చేసింది. వారిలో ఒకరు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి దగ్గర బంధువు కావడం గమనార్హం. అంటే విజయసాయిరెడ్డి అల్లుడికి స్వయానా అన్న అయిన పెన్నాక శరత్ చంద్రారెడ్డిని ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ అరెస్ట్ చేసింది. అలాగే తెలంగాణకు చెందిన వినయ్‌బాబును కూడా అరెస్ట్ చేసింది. కాగా.. శరత్ చంద్రారెడ్డి, వినయ్‌బాబులకు.. కోట్లాది రూపాయల మద్యం వ్యాపారం ఉందని ఈడీ వెల్లడించింది. ప్రస్తుతం శరత్ చంద్రారెడ్డి అరబిందో ఫార్మా కంపెనీ డైరెక్టర్‌గా ఉన్నారు.

సెప్టెంబర్ 21, 22, 23 తేదీల్లో ఢిల్లీలో అరబిందో గ్రూపునకు డైరెక్టర్‌గా ఉన్న శరత్ చంద్రారెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నించారు. అరబిందో గ్రూపులోని 12కంపెనీలకు శరత్ చంద్రారెడ్డి డైరెక్టరుగా ఉన్నారు. ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ కంపెనీ డైరెక్టర్‌గా ఆయన ఉన్నారు. మద్యం కుంభకోణం కేసులో ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్‌ను సీబీఐ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఢిల్లీ లిక్కర్ పాలసీకి అనుగుణంగా శరత్ చంద్రారెడ్డి ఈఎండీలు చెల్లించారు.

**అరబిందో డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి అరెస్టు**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్లీ మద్యం కుంభకోణం కేసులో.. ఈడీ మరో ఇద్దరిని అరెస్టు చేసింది. ఈ కేసులో అరబిందో డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డితోపాటు మద్యం వ్యాపారి వినయ్ బాబును అరెస్టు చేసినట్లు ప్రకటించింది. మధ్యాహ్నం దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఎదుట వరిద్దరినీ ఈడీ అధికారులు హాజరుపరచనున్నారు. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని భావిస్తున్న అభిషేక్ బోయినపల్లిని ఇప్పటికే కటాకటాల వెనక్కినెట్టిన ఈడీ.. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణకు చెందిన మరో ఇద్దరిని అరెస్ట్ చేసింది.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లు సర్వం సిద్ధం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా జివిఎంసి తరపున ఏర్పాట్లన్నీ సిద్ధం చేశామని కమిషనర్ పి రాజాబాబు పేర్కొన్నారు. గురువారం ఆయన ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ నుండి కాన్వెంట్ జంక్షన్ వరకు ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జివిఎంసి తరపున చేయవలసిన ప్రతి పని దాదాపు పూర్తి చేశామని మిగిలిన పనులు నేటి సాయంత్రానికి పూర్తవుతాయని తెలిపారు. ఆంధ్ర యూనివర్సిటీలో సభా ప్రాంగణం, మైదానం దారి పొడుగునా వ్యూ క్లియర్ గా ఉండే విధంగా చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్ చేయాలని, ఎండిన మొక్కల స్థానంలో నూతన మొక్కలను నాటించాలని, సభా ప్రాంగణం ప్రధాని వచ్చే మార్గంలోనూ పచ్చదనం కనిపించేలా ఉండాలని మొక్కల విభాగపు అధికారి ఎం దామోదరావును ఆదేశించారు. సభా ప్రాంగణంలో డస్ట్ బిన్లు ఏర్పాటు, హెలిప్యాడ్ గ్రౌండ్, మీటింగ్ జరిగే గ్రౌండ్ చుట్టూ ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తీయించాలని, సభా గ్రౌండ్లో అన్ని పనులు జాగ్రత్తగా పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాలని అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావును ఆదేశించారు. సభా ప్రాంగణం, ఆంధ్ర యూనివర్శిటీ గ్రౌండ్ చుట్టూ ఉన్న పనులు తగు జాగ్రత్తగా చేయాలని జోనల్ కమిషనర్, ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు. ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, త్రాగునీరు తదితర పనులు ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పూర్తయ్యేటట్లు చూడాలని ప్రధాని ఇంజనీరు రవికృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజనీర్లను ఆదేశించారు. కాన్వెంట్ జంక్షన్ లో ఉన్న గెడ్డలు, భూగర్భ డ్రైనేజీ నాళాలు పొంగకుండా చర్యలు చేపట్టాలని ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్. కిషోర్ ను ఆదేశించారు.

# ప్రతీ ఒక్కరూ ఆధార్ అప్డేట్ తప్పనిసరి

## పాడేరు (తలారిసింగి) సి ఏ హెచ్ స్కూల్‌లో ఈ ఆధార్ కేంద్రం ప్రారంభం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** 2010/ 2016 మధ్య ఆధార్ పొందిన ప్రతీ ఒక్కరు వారి ఆధార్ కార్డుల తప్పనిసరిగా మార్చుకోవాలని పాడేరు తలారిసింగి సిఏహెచ్ స్కూల్ వద్ద ఇండోర్ స్టేడియంలో ఆధార్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ తలారిసింగి సి ఏ హెచ్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రిమాలి జాన్ మాస్టారు పిలుపునిచ్చారు.

చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెనుమాక రవికుమార్ ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ వారి తలారిసింగి సి ఏ హెచ్ స్కూల్ నందు గురువారం ఈ ఆధార్ ప్రత్యేక క్యాంపు రిమాలి జాన్ మాస్టారు ప్రారంభించారు, ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పెనుమాక రవికుమార్ మాట్లాడుతూ పాడేరు డివిజన్ లో ఆధార్ సేవలు అవసరం అని సుదూర ప్రాంతాల నుండి గిరిజనులు అనేకమంది ఆధార్ అప్డేట్ కోసం వచ్చి ఇబ్బందులు పడుతున్నారు అని అలాంటి వారికి పాడేరు లో ఈ ఆధార్ కేంద్రం అవసరం అనే ఈ ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నామని విద్యార్థులు మహిళలు వృద్ధులు 2010 నుండి 2016 మధ్య ఆధార్ పొందిన వారు తప్పనిసరిగా ఈ ఆధార్ అప్డేట్ చేసుకోవాలని ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే ఈ ఆధార్ సేవలు చైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాడేరు లో నిర్వహిస్తున్నాము అని ఆధార్ లో పుట్టిన తేదీ, చిరునామా మార్పు,పేరు లో తప్పులు ఉన్నా సరిచేకోవచ్చు అని కొత్త ఆధార్ కార్డులు కూడా చేసుకోవొచ్చు అని రవికుమార్ అన్నారు ఈ ఆధార్ లో మార్పులు (చిరునామా, పుట్టినతేదీ తదితర వివరాలు) ఈ ఆధార్ సేవలు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో సి ఏ హెచ్ పాఠశాల ఉపాధ్యాయులు రాంబాబు ఆధార్ ఆపరేటర్ సూర్యనారాయణ 10 తరగతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు రవికుమార్ పెనుమాక చైర్మన్ సీసీటి పాడేరు వివరాలు కు 9490812271 నంబర్‌కి సంప్రదించగలరు.

# ఈ నెల 12న విశాఖలో ప్రధాని పర్యటనను విజయవంతం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేశ ప్రధాని మోదీ ఈనెల 12న విశాఖపట్నం వస్తున్న సందర్భంగా ఆత్మీయ స్వాగతం పలికేందుకు పార్టీలకు అతీతంగా ప్రజలు విశాఖకు తరలిరావాలని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి.సత్యవతి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వివేకానంద నగర్ లో ఉన్న వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సమావేశ హాల్లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విశాఖలో సుమారు 15 వేల కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ప్రధానమంత్రి చేస్తారని ఆమె తెలిపారు. ప్రధానికి సాదర స్వాగతం పలికేందుకు ప్రభుత్వం భారీ ఎత్తున ఏర్పాట్లను చేస్తోందని విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ మైదానం లో నిర్వహించనున్న ప్రధాని సభకు మూడు లక్షల మంది జనం హాజరయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రధాని విశాఖలో పర్యటించడం ఉత్తరాంధ్ర ప్రజలకు ఒక సువర్ణ అవకాశం లాంటిదని ఆమె అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ప్రధాని వరాల జల్లుల కురిపించే అవకాశం ఉందన్నారు. సభ ఉదయం పది గంటలకు ప్రారంభం అవుతుందని 9 గంటల లోపే సభా ప్రాంగణానికి ప్రజలంతా తరలిరావాలని. ప్రధాని సభకు వచ్చే ప్రజల కోసం ప్రభుత్వం బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందని ఈ రవాణా సౌకర్యాన్ని వినియోగించుకొని ప్రజలు సభకు తరలి రావాలని అన్నారు. సభకు హాజరీయే ప్రజల కోసం అల్పాహారం భోజన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. అనకాపల్లి నుండి 12,000 మంది ప్రధాని సభకు తరలి వెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధాని సభను నిర్వహిస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా తమ బాధ్యతగా జనాలను సభాస్థలికి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు.

ప్రధాని మోదీ పర్యటనలో భాగంగా 460 కోట్ల రూపాయల వ్యయంతో విశాఖ రైల్వే స్టేషన్ ను ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేస్తారని ఆమె తెలిపారు. అలాగే రాయపూర్ విశాఖ ఆరు లైన్ల గ్రీన్ ఫీల్డ్ ఎకనమిక్ కారిడార్కు శంకుస్థాపన చేస్తారన్నారు. అలాగే షీలానగర్ నుండి నాలుగు లైన్ల రోడ్డును కాన్వెంట్ రోడ్డుకు కలుపుతూ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం ప్రతినిధులు విల్లూరి రాము, బి శెట్టి కృష్ణ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ రోడ్ షో విజయవంతం చేయండి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక పాతకర్ణవాని పాలెం బీజేపి కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ ప్రారంభోత్సవాలు చేయనున్న తరుణంలో ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిది వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ గాజువాక నియోజవర్గం నుంచి భారీగా కార్యకర్తలు తరలివచ్చి ప్రధాని మోడీ ఘన స్వాగతం పలకాలని అన్నారు.విశాఖలో దేశ ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా 9 ప్రాజెక్టులు.. రూ.15,233 కోట్లతో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కానున్నట్లు తెలిపారు. అవి రూ.152 కోట్లతో విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ.3,778 కోట్లతో రాయపూర్ -విశాఖ 6 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఎకనామిక్ కారిడార్.566 కోట్లతో కాన్వెంట్ జంక్షన్ నుండి షీలానగర్ కి ప్రత్యేకమైన రోడ్డు రూ. 460 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధి రూ.2,658 కోట్లతో శ్రీకాకుళం -అంగుల్ కు గెయిల్ పైప్ లైన్ , రూ.211 కోట్లతో పాతపట్నం-నరసన్నపేటను కలుపుతూ నిర్మించిన నూతన జాతీయ రహదారి. రూ.2,917 కోట్లతో తూర్పుతీరంలో అభివృద్ధి చేసిన ఓఎన్జీసి యు-ఫీల్డ్..రూ.385 కోట్లతో గుంతకల్లు ఐవోసీఎల్ గ్రాస్‌రూట్ పీవోఎల్ డిపో నిర్మాణం. రూ.4,106 కోట్లతో విజయవాడ-భీమవరం-నిడదవోలు.. గుడివాడ-మచిలీపట్నం...భీమవరం నరసాపురం 221కిమీ రైల్వే ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి యొక్క బిజెపితోనే సాధ్యమని కుటుంబ పార్టీలైన టిడిపి వైసిపి వల్ల కాదని అన్నారు .కార్యక్రమంలో ఎన్ ఎఫ్ డి బి మెంబర్ సిరసపల్లి నూకరాజు బాటా శ్రీను మండల జిల్లా ఉపాధ్యక్షులు దేనంకొండ కృష్ణంరాజు ,మండల అధ్యక్షులు గూటూరు శంకర్రావు కట్టా పద్మ నాగేశ్వరరావు ముసలయ్య పేర్ల అప్పారావు సత్తిబాబు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# బోరు ఏర్పాటు చేశారు కష్టం తీర్చారు

## లక్షల రూపాయలు మాయమా?




### విశాఖ సమాచారమ్ కథనానికి స్పందన

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 68వ వార్డు పరిధిలోని వెండి గ్రామంలో నీటి సరఫరా విభాగం అధికారులు నిర్లక్ష్యంగా విడిచిపెట్టిన ధోబికాన మోటారును ఎట్టకేలకు ఏర్పాటు చేశారు.. లక్షల రూపాయలు మాయం సిబ్బంది చేతివాటమే పేరిట గత ఏడాది విశాఖ సమాచారమ్ ప్రచురించిన కథనానికి ఎట్టకేలకు ప్రజాప్రతి నిధులు స్పందించారు. జీవీఎంసీ 68వ వార్డు పరిధిలోని మిండి సమీపంలో ధూబి కానాకు పవర్ బోరు వేయకుండా వదిలేసిన చోట బోరు ఏర్పాటు చేసి రజకులకు నీటి సౌకర్యం కల్పించారు. గురువారం వైకాపా నాయకులు గుడివాడ లతీష్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# దాకమర్రి గ్రామాన్ని సందర్శించిన భీమిలి వ్యవసాయ అధికారి శివ కోమలి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ధాత్త సెంటర్ సైంటిస్ట్ Dr. భవాని శాస్త్రవేత్త తో పాటు డి. ఆర్. సి., ఎ. డి. ఎ. సుబ్రహ్మణ్యం ,భీమిలి మండల వ్యవసాయాధికారి బి . శివ కోమలి దాకమర్రి గ్రామంలో వరిపొలాలను సందర్శించడం జరిగింది.సోనా మసురి, సాంబ మసురి రకాల్లో దోమపోటు కొందరి పొలాల్లో ఉన్నదని, దీనివల్ల కర్ర పచ్చి గా ఉన్న వరి పంట కాండం మొదళ్లు కూడా లేత పసుపు నుంచి ఎరుపురంగు మారటం తరువాత పంట మొత్తం గడ్డి రంగులోకి మారిపోతుంది. ఈ లక్షణాలు చూడగానే పొలంలో నీరు పూర్తిగా తీసివేసి పొలాన్ని ఎండగట్టాలని, అనంతరం పొలాన్ని పాయలు పాయలుగా విడదీసి, మందు నీరు మొక్క మొదళ్ల లో మాత్రమే తడిచేలా మందు కొట్టాలని సూచించారు.

కోత కి ఇంకా20రోజులు టైం ఉంటే పయోమెట్రిజిన్ 0.6జిఎం పర్ లీటర్ వాటర్ అనగా 120జిఎం పర్ ఎకరా లేదా దినోటెపురాన్ 0.4 జిఎం పర్ లీటర్ వాటర్ అనగా 80జిఎం పర్ ఎకరా లేదా ట్రిఫ్లుమైజో పైరిన్ 0.48జిఎం పర్ లీటర్ వాటర్ అనగా 96 జిఎం పర్ ఎకరా మందుని 200 లీటర్స్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు.

ఒకవేళ కోతకు 10రోజుల టైం ఉండగా దోమపోటు ఉంటే క్లోరోపైరిఫాస్ 10కేజీ పొడిమందుని ఒక ఎకరా కి మస్లిన్ గుడ్డ తో మొక్క మొదళ్లు దగ్గర డస్టింగ్ చేయాలని తెలిపారు.

కొందరి సొనమసూరి పొలాల్లో పొట్ట దశలో అకు ముడత తెగులు తో ఉన్నట్లు గమనించి , వాటికి కారపహైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు ఒక ఎకరా కి 8కేజీ లు 20 కేజీల ఇసుకతో కలిపి చల్లటం వల్ల ఆకుముడత తో పాటు కొంతవరకు కాండం తొలిచేపురుగును కూడా తగ్గించవచ్చని తెలిపారు.

దాకమర్రి వి. హెచ్. ఎ.భాగ్యరేఖ మరియు పలువురు రైతులు వీరి వెంట ఉన్నారు.

# రక్తదానం చెయ్యండి ప్రాణాలను కాపాడండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రక్త దానం చేయండి ప్రణాలము కాపాడండి అని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ పిలుపునిచ్చారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ ప్రెసిడెంట్ సుమిత్ కుమార్ ఐఎఎస్ మరియు ఐ టి డి ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ రోణంకి. గోపాలకృష్ణ ఐఎఎస్ సూచన మేరకు ఏఎస్ఆర్ జిల్లా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా రక్త దాన కార్యక్రమం జరిగింది.

అల్లూరి సీతారామరాజు జిల్లా ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కె. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఐ టి డి ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ రోణంకి. గోపాలకృష్ణగారు ముఖ్య అతిథులుగా రక్త దాన శిబిరం ను ప్రారంభించారు.

రక్త దానం ప్రారంభానికి ముందేర్యాలీ నిర్వహించి,విధి నిర్వహణ లో అసువులు బాసిన అమరవీరులకు పీఓ, డిఎఫ్ఓ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఎస్. గంగరాజు నివాళులు అర్పించారు.

రక్త దానానికి సుమారుగా 27మంది పేర్లు నమోదు చేసుకోగ,10 మంది రక్త దానము చేశారు.

రక్త దానం చేసిన వారందరిని పిఓ ప్రత్యేకంగా అభినందించారు. మూడు నెలల తర్వాత మరొక రక్త దాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఫారెస్ట్ రేంజర్ కె. శ్రీనివాస్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ ఈశ్వరరావు, ట్రజరర్ టి. అప్పారావు పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమం లో వివిధ శాఖల జిల్లా అధికారులు, లైఫ్ మెంబెర్స్ గౌరీశంకర్, మర్ల మణి, లోహితాస్, సూర్యారావు, రక్తం దానం చేసిన ఫారెస్ట్ అధికారులు మెడికల్ ఆఫీసర్ రూపకళ,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రాజ్ బాబు, అప్పారావు, వెంకట్, శ్రీను, విజయమ్మ,కోఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.


స్టార్ లైఫ్ గ్లోబల్ (హైద్రాబాద్ ), విశాఖ సంస్కృతి మాస పత్రిక ఆధ్వర్యంలో.. ఆహ్వానం

ప్రముఖ పర్సనాలిటీ డెవలప్ మెంట్ ట్రైనర్
శ్రీ దాసరి వీరా రెడ్డి గారు రచించిన
వ్యక్తిత్వ వికాస పుస్తకాల
ఆవిష్కరణ - మహోత్సవం
& ఆధ్యాత్మిక ప్రసంగం



నవంబర్ 13 - 2022 ఉదయం 10 గం - 1 గం వరకు
వేదిక :పౌర గ్రంథాలయం,ద్వారకా నగర్ ,
విశాఖపట్నం

ముఖ్య అతిధి:
శ్రీ మతుకుమిల్లి శ్రీ భరత్ గారు
ప్రెసిడెంట్,గీతం యూనివర్సిటీ
( మార్చుకోవడమే.. మార్గం.. పుస్తక ఆవిష్కర్త )

గౌరవ అతిధులు :
మీ జీవితం.. మీ చేతుల్లో.. పుస్తక ఆవిష్కర్త:
శ్రీ బ్రహ్మ కుమారీ రామేశ్వరి గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ బ్రహ్మ కుమారీ విమల గారు
ఆధ్యాత్మిక శిక్షకురాలు
శ్రీ శిరేల సన్యాసి రావు గారు
ఎడిటర్,విశాఖ సంస్కృతి మాస పత్రిక
శ్రీ మేడా మస్తాన్ రెడ్డి గారు
కార్యదర్శి, క్రియేటివ్ కామెడీ క్లబ్

" చికాగో మత సమ్మేళనం కోసం..
వివేకానంద గురించి రాసిన లేఖలో
వివేకానంద గురించి మాట్లాడుతూ..
సమ్మేళనంలో ప్రసంగించేందుకు
అతని అర్హతను ప్రశ్నించడం అంటే..
సూర్యుడు వెలుగునివ్వడానికి
అర్హతేమిటని ప్రశ్నించడమే.. "
- డా. జె. రైట్

భక్తి,జ్ఞానం,వివేకం అణువు అణువున
నింపుకున్న ఆత్మబంధువులు
అందరికీ.. ఆధ్యాత్మిక అభిరుచి
కలిగిన ఆత్మీయ అతిధులు
అందరికీ స్వాగతం

అందరూ ఆహ్వానితులే..

www.starlifeglobal.com For Details Cont: 9603265906


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.